


## అధికారుల నిర్లక్ష్యంతో... నిలిచిన పత్తి కొనుగోళ్లు


**రైతులకు భారంగా మారుతున్న పత్తి అమ్మకం**

**ధర తగ్గించైనా కొనుగోళ్లు చేయాలని రైతుల వినతి**

చండూరు, ప్రభాతవార్త


రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి నానా తంటాలులు పడుతున్నారు. నాణ్యత,


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 27, నవంబర్ 2025 | 16 పేజీలు


# నేటి నుంచి నామినేషన్ల.. స్వీకరణ

## ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

**హెల్ప్ డెస్క్ ఏర్పాటు**

2వ పేజీలో..

**సూర్యాపేట జిల్లాలో 8 మండలాలు, నల్లగొండ జిల్లాలో 14 మండలాల పరిధిలో నామినేషన్ల స్వీకరణ**

**నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు**

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత నామినేషన్ల స్వీకరణ నేడు ప్రారంభం కానుంది. ఈ మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. హెల్ప్ డెస్క్ కూడా అందుబాటులో ఉంచారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద సమస్యలు ఉత్పన్నమవుతే హెల్ప్ డెస్క్ కు తెలియపరిచేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. సిబ్బంది కేంద్రాల్లో సమయపాలన పాటించాలని కలెక్టర్లు సూచించారు.




2 లో..

# ఏకగ్రీవం.. ఏం లాభం

**ఆశా నిరాశలే**

**నెరవేరని నేతల హామీలు**

**పదవీకాలం ముగిసిన జాడలేని ఏకగ్రీవ నజరానా**

**బకాయి నిధులపై స్పష్టతనివ్వని అధికారులు**

**ఊదరగొట్టిన మాటలన్నీ ఒట్టివే**

**నిర్వేదంలో ముగిసిన మాజీ సర్పంచుల పదవీకాలం**

**ఉమ్మడి జిల్లాలో పేరుకుపోయిన 25 కోట్ల బకాయిలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త :** ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డామని ఒకప్పుడు హర్షధ్వానాలు.. కానీ ఐదేళ్ల పదవీకాలం ముగిసే సరికి మిగిలిందేమిటి? ఆశలతో మొదలైన ప్రయాణం నిరాశలతో ముగిసిందని ఉమ్మడి జిల్లాల మాజీ సర్పంచులు వాపోతున్నారు.

### ఆశా, నిరాశల నడమ ముగిసిన పదవీకాలం..

ప్రకటించిన ఏకగ్రీవ నజర్ అన్న అడ్రస్ లేకుండా పోవడంతో ఆశ నిరాశాల నడమ మాజీ సర్పంచుల పదవీకాలం ముగిసింది.పదవి ప్రారంభం రోజుల్లో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు ఏకగ్రీవ సర్పంచులకు ప్రత్యేక నిధులు, అదనపు అభివృద్ధి ఫండ్లు, గ్రామ ప్రగతి కోసం ప్రోత్సాహకాలు అందిస్తామని హామీలు ఇచ్చారు.కానీ కాలక్రమేణా ఆ హామీలన్నీ పుస్తకాల పుటల్లోనే మగ్గిపోయాయి. ఐదేళ్ల పదవీకాలం ముగిసిన నయా పైసా ఏకగ్రీవ నజరానా నిధులు సదరు గ్రామపంచాయతీ ఖజానాలో చేరిన దాఖలాలు మచ్చుకైన కనిపించవు.



2 లో..

## హుజూర్‌నగర్ పట్టణానికి..

# ఔటర్ రింగ్ రోడ్

**నియోజకవర్గంలో వేలకోట్లతో అభివృద్ధి పనులు**

**మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి**

హుజూర్‌నగర్‌టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త

దశాబ్దాలుగా హుజూర్ నగర్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న దుమ్ము ధూళి, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసమే నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరా ల శాఖ మంత్రి నలమాద నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్ నగర్ నియోజ కవర్గ కేంద్రంలో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో ఔటర్ రింగ్ రోడ్ ఒక గొప్ప మణిహారంగా ఉంటుందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గృహ నిర్మాణ శాఖామంత్రిగా ఉన్న సమయంలో ఆనాడు రూ 22 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని, టిఆర్ఎస్

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి..)

సూర్యాపేట జిల్లాలో మొదటి విడతగా 8 మండలాలలోని 159 గ్రామ పంచాయతీలు, 1442 వార్డులకు సంబంధించి నామినేషన్ల స్వీకరణకు గాను 44 నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లాలో 14 మండలాల్లో గ్రామపంచాయతీలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణకు 117 క్లస్టర్లలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, నాగారం, నూతనకల్, తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, సూర్యాపేట, ఆత్మకూర్ ఎస్ మండలాలలోని గ్రామపంచాయతీ సర్పంచుల, వార్డు సభ్యులకు నామినేషన్లు స్వీకరిస్తారు. తుంగతుర్తి మండలంలో 24 గ్రామపంచాయతీలు 218 వార్డు స్థానాలు ఉన్నాయి. నాగారం మండలంలో 14 గ్రామ పంచాయతీలు 132 వార్డు స్థానాలు ఉన్నాయి. నూతనకల్ మండలంలో 17 గ్రామపంచాయతీలు 166 వార్డు స్థానాలు, తిరుమలగిరి మండలంలో 16 గ్రామపంచాయతీలు 132 వార్డు స్థానాలు ఉన్నాయి. జాజిరెడ్డిగూడెం మండలంలో 17 గ్రామ పంచాయతీలు 152 వార్డులు, మద్దిరాల మండలంలో 16 గ్రామపంచాయతీలు 148 వార్డులు, సూర్యాపేట మండలంలో 25 గ్రామపంచాయతీలు 250 వార్డులు ఆత్మకూరు మండలంలో 30 గ్రామపంచాయతీలు 274 వార్డుల స్థానాలు ఉన్నాయి. వీటన్నింటికీ నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాటు సిద్ధం చేశారు. నల్లగొండ జిల్లాలో మొదటి విడత లో 14 మండలాల లోని 318 గ్రామపంచాయతీలు, 2,870 వార్డు సభ్యుల స్థానాలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. చిట్యాల మండలంలో 18 గ్రామ పంచాయతీల సర్పంచులకు 180 వార్డు సభ్యుల స్థానాలకు, కనగల్ మండలంలోని 31 సర్పంచులకు 262 వార్డు సభ్యులకు, కట్టంగూరు మండలంలో 22 గ్రామ పంచాయతీలకు 206 వార్డు సభ్యుల స్థానాలకు, కేతేపల్లి మండలంలోని 16 గ్రామపంచాయతీలు 160 వార్డులకు, నకిరేకల్ మండలంలోని 17 గ్రామపంచాయతీలు160 వార్డులకు, నల్గొండ మండలంలో 31 గ్రామపంచాయతీలు 270 వార్డులకు, నార్కెట్పల్లి మండలంలో 29 గ్రామపంచాయతీలు 262 వార్డులకు, శాలిగౌరారం మండలంలో 24 గ్రామపంచా యతీలు 230 వార్డులు, తిప్పర్తి మండలంలో 26 గ్రామపంచాయతీలు 216 వార్డులు, చండూరు మండలంలో 19 గ్రామ పంచాయతీలు 166 వార్డులు, గట్టుపల్ మండలంలో ఏడు గ్రామపంచాయతీలు 68 వార్డులు, మర్రిగూడ మండలంలో 18 గ్రామపంచాయతీలు 170 వార్డులు, మునుగోడు మండలంలో 28 గ్రామపంచాయతీలు 244 వార్డు సభ్యులు, నాంపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీలు 276 వార్డు సభ్యుల స్థానాలకు నేడు నామినేషన్లు స్వీకరిస్తారు. నల్లగొండ జిల్లాలో మొత్తం 869 గ్రామపంచాయతీలు 7494 వార్డులు ఉన్నాయి. రెండవ, మూడవ విడతలో నామినేషన్ల స్వీకరణకు సంబంధించి మండలాలు, గ్రామపంచాయతీల వివరాలను అధికారులు సిద్ధం చేశారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఎన్నికల సిబ్బంది మెటీరియల్ సిద్ధం చేసుకుంది. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు కోడ్ అమల్లో ఉంటుంది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే బహిరంగ సభలు , మైకుల ఏర్పాటుకు అనుమతి ఇస్తారు. సభలు, ర్యాలీలు నిర్వహించాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలి. పోలింగ్ సమయానికి 44 గంటలు ముందు ప్రచారం నిలిపివేయాలి. ఎన్నికల ప్రచార సమయంలో విధానాలు పథకాలపై మాత్రమే విమర్శలు చేయాలి. అభ్యర్థుల వ్యక్తిగత జీవితంపై నిరాధారమైన ఆరోపణలు చేయకూడదు. ప్రార్థనా మందిరాలు దేవాలయాలు మసీదులు చర్చిలను ఎన్నికల ప్రచారానికి వాడకూడదు. ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేయవద్దు. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున బదిలీలు, ప్రమోషన్లు ప్రక్రియ కొనసాగించవద్దు. పోస్టింగులపై కూడా నిషేధం విధించారు. ఐదువేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థి 30 వేల వరకు, సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు మాత్రమే ఖర్చు చేయాలి. 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామపంచాయతీలలో వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థి రూ. 50 వేల వరకు, సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి గరిష్టంగా 2.5 లక్షల వరకు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. అధికార యంత్రాంగం, పోలీస్ శాఖ ఎన్నికల నియమ నిబంధనలు పటిష్టంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూర్యాపేట, నల్లగొండ జిల్లా కలెక్టర్లు తేజస్ నందలాల్ పవర్, ఇలా త్రిపాటి అన్నారు. బుధవారం జరిగిన ఆర్వోలు, ఏ ఆర్ ఓ లు, ఎంపీడీవోలకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. నామినేషన్ల స్వీకరణలో నియమ నిబంధనలు పాటించాలని సమయపాలన అనుసరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణను సీరియస్గా తీసుకోవాలన్నారు.

## ఏకగ్రీవం... ఏం లాభం

(మొదటి పేజీ తరువాయి..)

### నెరవేరని నేతల హామీలు..

ఏకగ్రీవానికి 15 లక్షలు,త్వరలో వచ్చే గ్రాంట్,ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధుల మంజూరు,అభివృద్ధి పనులు నిలిచిపోకుండా నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీలన్నీ నేటికి నెరవేరకుండా మిగిలిపోయాయి.ఇవన్నీ అప్పటి నేతలు ఇచ్చిన మాటలు,కానీ ఆ హామీలు అమలు దశకు చేరక ముందే కాలపరిమితి చెల్లిపోయింది.జాడలేని 'ఏకగ్రీవ నజరానా... ఏకగ్రీవ నజరానా నిధులుగ్రామాలకు చేరకుండానే ఫైళ్లలోనే చిక్కుకుపోయాయి. పదవీకాలం పూర్తయ్యాక కూడా వాటి గురించి ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవడంతో మాజీ సర్పంచుల్లో నిరాశ నెలకొంది.బకాయి నిధులపై క్లారిటీ లేక ఇబ్బందిపడుతున్న అధికారులు..ప్రతిపాదనలు పంపాం, మంజూరు ఎప్పుడు వస్తుందో పై స్థాయిలో నిర్ణయం,సర్పంచులు అడిగితే ఫైనాన్స్ శాఖను చూపడం.. ఫైనాన్స్ అడిగితే పంచాయతీ రాజ్‌ను చూపడం,ఇలా ఫైళ్లు ఏ విభాగంలోనూ ఆగకుండా తిరుగుతూనే ఉన్నాయి.

### ఊదరగొట్టిన మాటలన్నీ ఒట్టివే...

మీ గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం,ఫండ్లకు కొరత రాదు,ఇలాంటి మాటలతో ఎన్నుకున్న సర్పంచులు ఇప్పుడు చెబుతున్నారు.ఊదరగొట్టిన మాటలన్నీ చివరకు ఒట్టివేనన్న తేలిపోయింది.నిర్వేదంలో మాజీ సర్పంచుల పదవీకాలం ముగిసింది.పెట్టుబడులు పెట్టి, అప్పులు తీసుకుని గ్రామాభివృద్ధి పనులు పూర్తి చేసిన అనేక మంది సర్పంచులు ఇప్పుడు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు.పనులు పూర్తయ్యాయి.. బిల్లులు ఆమోదం అయ్యాయి..కానీ బకాయి చెల్లింపులు మాత్రం నిధులలేమిటో ఏళ్ల తరబడి నిలిచిపోయాయి.

### 25 కోట్ల బకాయిల భారంతో ఉమ్మడి జిల్లా గ్రామపంచాయతీలు..

ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే సుమారు రూ.25 కోట్లకు పైగా బకాయి గ్రాంటులు, నిర్మాణ బిల్లులు, ఏకగ్రీవ ప్రోత్సాహక నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే వాస్తవంగా 2019 జనవరి నెలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యే గ్రామాల అభివృద్ధికి ఏకగ్రీవ నజారానాలను అప్పటి ప్రభుత్వం ప్రకటించింది.

దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 17 33 గ్రామాలు ఉంటే అందులో సుమారుగా 237 గ్రామపంచాయతీల్లో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. అందులో నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీ ఉంటే అందులో 84 గ్రామాలు, సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలో ఉంటే అందులో 94 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీ ఉంటే అందులో 59 గ్రామాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి.

ఎన్నికలు జరిగి ఫిబ్రవరి నెలలో కొలువ తీరిగ్రామ పంచాయతీలు అప్పుల్లో కూరుకుపోయి, కొన్నిచోట్ల సిబ్బంది జీతాలుకూడాఆలస్యమవుతున్నాయి.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసమే హుజూర్ నగర్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు నిలిచిపోయాయని తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అధికారులకు వచ్చిన వెంటనే 6 కోట్లు కేటాయిం చి యుద్ధప్రాతి పదికన ఔటర్ రింగ్ రోడ్డు పనులను వేగవంతం చేశామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో భారీ వాహనాలు పట్టణంలో రాకుండా ఉండడంతో పాటు అనేక వాహనాలు రింగ్ రోడ్డు ద్వారానే వెళ్తాయని దీంతో పట్టణంలోని ట్రాఫిక్ సమస్య పరిష్కారం తో పాటు రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. పేద బడుగు వర్గాలు చదువుకునేందుకు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలకు 12.5 కోట్లు కేటాయించామని త్వరలో ఆ పనులు పూర్తి కాబడి విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు భవనాలు తెలిపారు. రహదారి బంగ్లా ముందు భాగం లో షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మా ణం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు సమర్థవంతంగా పనిచేసేందుకు సౌకర్యం కొరకు శిథిలావస్థలో చేరుకున్న భవనా ల స్థానంలో పక్కా భవనాలను నిర్మిస్తున్నా మని రూ 8 కోట్లతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, నీటిపా రుదల శాఖ డి ఈ కార్యాలయా ల నిర్మాణం ఉదాహరణగా పేర్కొన్నారు. త్వరలో ఇరిగేషన్ కార్యాలయం ముందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టే ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మాణం చేసి వాటిని పబ్లిక్ లీజ్ పద్ధతిలో అద్దెకు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, డి ఈ రమే ష్, టిజీ ఈ డబ్ల్యూ ఐ డి సి డి ఈ రమేష్ ఇరిగేషన్ ఈ ఈ రామ కిషోర్, డి ఈ సత్యనారాయణ తదితర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## అధికారుల నిరక్ష్యంతో... నిలిచిన పత్తి కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

తేమ పేరుతో సి సి ఐ కేంద్రాలాల్లో పత్తిని కొనుగోళ్లు చేయకపోవటం తో రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దళారుల తెచ్చిన పత్తిని ఎలాంటి కోర్రిలు లేకుండా కొనుగోలు చేస్తూన్న సి సి ఐ నిర్వాహకులు రైతులకు చెందిన పత్తి మాత్రం నాణ్యతపేరుతో కొనుగోలు చేయటం లేదన్నారు. రైతులు తెచ్చిన పత్తిని రంగు, తేమ శాతం పేరుతో తిరస్కరిస్తున్న కొనుగోలుదారులు అదే పత్తిని దళారులు తీసుకుపోతే ఎలాంటి అభ్యంతరాలు లేకుండా కొంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. పత్తి కొనుగోల్లు చేయాలనీ చండూరు మండలం బంగారిగడ్డ మంజిత్ కాటన్ మిల్లు వద్ద రైతులు బుధవారం ఆందోళన చేపట్టారు. మంగళవారం స్లాట్ బుక్ చేసుకోని పత్తి తీసుకరాగా నాణ్యత లేదని పదిమంది రైతులకు చెందిన పత్తి కొనుగోళ్లు నిలిపివేశారు. బుధవారం కూడ వారి పత్తి కొనుగోలుకు అధికారులు ఒప్పుకోకపోగా, బుధవారం పత్తి తీసుకవచ్చిన రైతులకు చెందిన పత్తి తేమ అధికారులు పరిశీలించకపోవటంతో రైతులు ఆందోళన చేపట్టారు. వాతావరణ పరిస్థితుల కారణంగా రంగు మారిన పత్తిని అధికారులు కొనుగోలు చేయాలనీ, స్లాట్ బుకింగ్ రోజే పత్తి కొనుగోళ్లు చేయాలనీ లేకపోతే రైతులకు అది ఆర్థిక భారంగా మారుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత లేని పత్తిని ధర తగ్గించి కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి

### పంచాయతీ అధికారులకు ఆదేశించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రభాతవార్త, నవంబర్ 26



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, పంచాయతీ అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై సమీక్షి ంచారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు, పిఓ,ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని రకాల కమిటీలను చైతన్యం చేయాలని, అవసరమైన బందోబస్తు ప్రణాళిక, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికల సంఘానికి నివేదిక పంపించాలన్నారు. నోడల్ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, ఈనెల 27 నుండి స్వీకరించనున్న మొదటి విడత నామినేషన్ల సందర్భంగా ఆర్ ఓ ల తో తక్షణమే టెలికాన్ఫరెన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని జిల్లా కలెక్టర్ల తో మాట్లాడుతూ మొదటి విడత నామినేషన్లకు తీసుకున్న చర్యలు ,బందోబస్తు, రిసెప్షన్ కేంద్రాల వివరాలను అప్లోడ్ చేయటం, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, వివిధ రకాల కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

అడిషనల్ ఎస్పి రమేష్



**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 26** భారత రాజ్యాంగం దినోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్పి సూచనలు మేరకు అడిషనల్ యస్పి రమేష్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించు కుంటూ, రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు,సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ యస్పి మాట్లాడుతూ రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, ప్రతి పౌరుడు దాని స్ఫూర్తిని కాపాడే బాధ్యత వహించాలని సూచించారు. రాజ్యాంగంలో పోలీసుల ప్రాధాన్యత ఎంతో విశిష్టమని, ప్రజల భద్రత, చట్ట అమలు, శాంతి పరిరక్షణలో పోలీసులు కీలక భూమిక వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి డియస్పి మల్లారెడ్డి, ఏ.ఓ శ్రీనివాసులు, ఆర్.ఐ లు సంతోష్, శ్రీను, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

చింతపల్లి (పి.ఏ.పల్లి)నవంబరు 26(ప్రభాత వార్త):



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు శివశంకర్ హాజరై మాట్లాడుతూ.. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం కావడం గర్వకారణం అని రాజ్యాంగంలో ఉన్న విధులను రాజ్యాంగంలో ఉన్న హక్కులను విద్యార్థులుగా మనం తెలుసుకొని మన పూర్వీకులకు మన తల్లిదండ్రులకు మన సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగంలో ఉన్న విధి ప్రకారం శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని ఆర్టికల్ 51 ఏ హెచ్ ప్రకారం మూఢనమ్మకాల నిర్మూలన కోసం కులాలు మతాలు వదిలి మనుషులంతా సమానమే అని చాటి చెప్పవలసిన బాధ్యత విద్యార్థులుగా మనపై ఉందని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ వాసు రామ్, కెమిస్ట్రీ లెక్చరర్ కిరణ్ కుమార్, ఫిజిక్స్ లెక్చరర్ రమేష్ గారు తెలుగు లెక్చరర్ రామస్వామి, ఎకనామిక్స్ లెక్చరర్ అంజయ్య, ఇంగ్లీష్ లెక్చరర్ లావణ్య, బోటనీ లెక్చరర్ ప్రభాకర్ రెడ్డి, అకౌంటెంట్స్ లెక్చరర్ రేవతి, శ్వేతా పాల్గొన్నారు...

# మోడల్ స్కూల్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**తుర్కపల్లి ,నవంబర్ 26 ప్రభాతవార్త** తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల లో బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపన్యాసాలు, రాజ్యాంగానికి సంబంధించిన చిత్రలేఖనం, రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగమును ఆమోదించిన రోజును యావత్తు భారతదేశం రాజ్యాంగ దినోత్సవం గా నవంబర్ 26న జరుపుకుంటున్నాం అన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా అతిపెద్ద రాజ్యాంగం సుదీర్ఘమైన వివరణాత్మకమైన విలువలతో కూడిన రాజ్యాంగమని రాజ్యాంగ లక్షణాలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజ్యంలో రూపకల్పన అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ వినోదా రాణి, అధ్యాపక బృందం మహేష్, భవాని, అరవింద్ ,రోజా రమణి, సునీత, చంద్రారెడ్డి, కార్తీక్, నవీన్, మధు, రమణి, సరిత, శివరంజని ,సునీల్, సుకన్య, నవనీత ,మల్లేష్, పి ఈ టి రమేష్ రెడ్డి లు పాల్గొన్నారు

# సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియ ఏర్పాటు పూర్తి

**తుర్కపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త** సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియను పార దర్శకంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యా యని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ పత్రాలు నేటి నుండి మూడు రోజులు అనగా 27 నుండి 29వ తేదీ వరకు స్వీకరించబడునని తెలిపారు. తుర్కపల్లి మండల పరిధిలోని సర్పంచ్, వార్డు సభ్యులు నామినేషన్ స్వీకరణకు సులభతరం చేయడానికి మొత్తం ఎనిమిది క్లస్టర్ల నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి సమీపంలో క్లస్టర్ వారిగా నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా అభ్యర్థులు గ్రామ ప్రజలకు సౌకర్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్లస్టర్ 1.వీరారెడ్డిపల్లి ,గంధ మల్ల, ఇంద్రనగర్ ,కోనాపురం, 2. గొల్లగూడెం, పల్లె పహాడ్ ,రామోజీ నాయక్ తండ, మోతీరామ్ తండా. 3.మల్కాపురం, బిలియా నాయక్ తండ, బద్దూ తండా ,4.వాసాలమర్రి, తిరుమలపురం, కొండా పురం, గోపాలపురం, 5.దత్తాయ పల్లి, ఇబ్రహీంపురం, ఉజ్జవాని కుంట తండా, వేల్పుపల్లి, వెంకటాపురం ,6.రుస్తాపురం, పెద్ద తండా, బబ్బు నాయక్ తండ, చొక్ల తండా 7.తుర్కపల్లి ,ములకలపల్లి, రాంపూర్ తండా, జేతిరామ్ తండా, దయ్యం బండ తండ, 8.మాద్రాపురం ,చిన్న లక్ష్మా పురం, నాగాయపల్లి, ధర్మారం గ్రామాల్లో లలో అభ్యర్థులు నామినేషన్లు వేసుకోవాలని కోరారు

# జాతీయ పాల దినోత్సవం సందర్భంగా అవగాహన

రాజాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త



జాతీయ పాల దినోత్సవం సందర్భంగా బుధవారం రాజాపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ జాతీయ పాల దినోత్సవం మన శ్వేతా ఉద్యమకారుడు శ్వేత విప్లవ ఉద్యమకారుడు డాక్టర్ వర్గీస్ కురియన్ జన్మదిన నవంబర్ 26 ను జాతీయ పాల దినోత్సవం గా జరుపుకుంటున్నట్లు, ఈ సందర్భంగా మండల పశు వైద్యాధి కారి డాక్టర్ ఎమ్ చంద్రారెడ్డి మాట్లాడుతూ చెప్పారు. భారతదేశం ప్రపంచంలో అత్యధికంగా పాల ఉత్పత్తి చేసే దేశంగా ఏర్పడిందని, 240 మిలియన్ టన్నుల పాల ఉత్పత్తి చేస్తున్నట్లు, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ సైన్స్ వాళ్ళు ప్రతిరోజు ఒక వ్యక్తి 300 మిల్లీగ్రాములు తీసు కోవాలన్నారు. డాక్టర్ వర్గీస్ కురియన్ కురియన్ కృషి వల్ల 471 మిల్లీ గ్రాములు పాలు అందుబాటులో ఉన్నాయని, అదేవిధంగా డాక్టర్ వర్గీస్ కురియన్ 1965 లో 21 మిలియన్ టన్నుల ఉన్న పాల ఉత్పత్తి ప్రస్తుతం 240 మిలియన్ టన్నుల దిగుబడి చేసి ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. డాక్టర్ వర్గీస్ కురియన్ శ్వేత విప్లవం ఒకటి, రెండు, మూడు కార్యక్రమాలు చేయడం వలన ప్రతి గ్రామంలో ప్రాథమిక పాల ఉత్పత్తి సహకార సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా శీతలీ కరణ కేంద్రాలు, మార్కెటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయటం వలన మనము ప్రపంచంలో పాల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది తిప్పర్తి శ్రీకాంత్, అజయకుమార్, వల్లభ డైరీ మేనేజర్ రాజశేఖర్, హెరిటేజ్ మేనేజర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా అందరూ కృషి చేయాలి: అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**రాజాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరిగేలా అందరూ తమ వంతు బాధ్యత వహించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా రాజపేట మండలంలో రఘునాథ్ పూర్ గ్రామాన్ని సందర్శించి, అనంతరం మండల పరిషత్ వచ్చి కార్యాలయ సిబ్బందితో పంచాయతీ కార్యదర్శులతో ఎన్నికల సామాగ్రి విషయంలో సూచనలు, సలహాలు చేశారు. చేసినారు నామినేషన్ల అన్ని విధాల బాధ్యత వహించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి విషయము సజావుగా జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కె. నాగవేణి, మండల రెవెన్యూ అధికారి ఇంద్రకర్ అనిత, మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్, కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మాహిళ మృతి

గుడిపల్లి ఎస్ఐ నర్సింహాలు



**పెద్ద అడిశర్లపల్లి, 26 నవంబర్ ప్రభాతవార్త:** గుర్తుతెలియని వాహనము ఢీకొని మతిమితము లేని మహిళ మృతి చెందిన సంఘటన కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై మంగళవారం నాడు చోటు చేసుకుంది, గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేది 25112025 రోజు రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో మతి స్థిమితం లేని 50 సం. ల వయసు గల మాహిళ గణపురం స్టేజి సమీపంలో నడుచు కుంటూ కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారి రోడ్డు పైన వెళ్ళుచుండగా గుర్తు తెలియని వాహనం డ్రైవరు అతి వేగముగా అజాగ్రత్తగా వాహనం నడిపి తక్కరిచ్చి వెళ్లిపోవడం జరిగింది, మతి స్థిమితం లేని మహిళకు తీవ్ర రక్త గాయాలు తగిలి అక్కడికి అక్కడనే చనిపోయినది, గొన వేణు పంచాయతీ కార్య దర్శి గణపురం దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి డి.నరసింహులు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 8712670227 నెంబరుకు సమాచారం ఇవ్వ వలసినది గుడిపల్లి ఎస్ ఐ డి.నరసింహులు తెలిపినారు.

# చైన్ స్నాచింగ్ దొంగ అరెస్ట్

పేకాటలో అప్పులు చేసి అప్పు తీర్చేందుకు దొంగ తనాలు ..

3 తులాల బంగారం రికవరీ చేసిన పోలీసులు



**మిర్యాలగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త** బైక్ పై తిరుగుతూ మహిళల మెడలో బంగారం గొలుసు లాక్కెళ్లిన చైన్ స్నాచింగ్ దొంగని మిర్యాల గూడ టూ టౌన్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ డీ ఎస్పీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో డీ ఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.... సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మండడి వినోద్ తాగుడు పేకాట ఆడుతూ జల్సాలకు అలవాటు పడి అప్పులు చేశాడు. ఈ నెల 14న మిర్యాలగూడలోని బంగారుగడ్డ కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను బైక్ పై అనుసరించి ఆమె మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కొని వెళ్ళాడు. దొంగిలించిన బంగారాన్ని హుజూర్ నగర్ కి చెందిన తన స్నేహితురాలు షేక్ నజ్మా కి ఇవ్వగా ఆమె శ్రీ రాం ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి రూ. 2లక్షల 30 వేలు లోన్ తీసుకొచ్చింది. ఆ సొమ్ములో 80 వేలు అప్పులు తీర్చి మిగతాది పేకాట లో నష్ట పోయాడు. అయితే మళ్ళీ దొంగతనం చేసేందుకు బుధవారం మిర్యాలగూడ కి వచ్చిన వినోద్ వాహనాన్ని పోలీసులు రౌండ్ దగ్గర నిలిపి విచారించగా పారి పోయిందుకు యత్నించగా అదుపులోకి తీసుకొని విచారించగ నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. వినోద్ వద్ద నుంచి 3తులాల 2గ్రాముల బంగారం సెల్ ఫోన్ బైక్ స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆతని స్నేహితురాలు నజ్మా ని అదుపులోకి తీసుకొని కోర్టు కు రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు. కేసు చేదనలో ప్రతిభ చాటిన సీఐ జెట్టి సోమనర్సయ్య, ఎస్సై రాంబాబు, ఏ ఎస్సై చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ స్వర్ణ నాయక్, అక్బర్, లక్ష్మయ్య, రామకృష్ణ లను డీ ఎస్పీ అభినందించారు.

# సుబ్రహ్మణ్య షష్టి ప్రత్యేక పూజలు

**రాజాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త** సుబ్రహ్మణ్య షష్టి ప్రత్యేకమైన రోజు సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. అయ్యప్ప మాల ధారణ భక్తులు మంచాల భద్రయ్య, నంగునూరు రాజు, సంధిల భాస్కర్, బెజగం శ్రీనివాసులు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకాలు పూలమాలలతో అలంకరణ ప్రత్యేక భజనలు మంగళహారతులు కార్యక్రమాన్ని చేపట్టి సుబ్రహ్మణ్య షష్టి వేడుకలను జరిపారు. కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ ప్రజల జీవన గ్రంథం రాజ్యాంగం

**మునగాల, నవంబర్ 26, ప్రభాతవార్త**

:దేశ ప్రజల జీవన గ్రంథం మన రాజ్యాంగంఅని,అలాంటిపవిత్ర గ్రంథమైన రాజ్యాంగాన్ని రక్షి ంచుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది ఉయ్యాల నర్సయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో ఉన్న జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల,కళాశాల లో బుధవారం నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవం లా డే సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహానుభావులు ఎంతో కష్టపడి వ్రాసిన రాజ్యాంగం నేడు ప్రమాదం పడుతుందని,ఇప్పటికి106 సార్లు మన దేశ రాజ్యాంగాన్ని పాలకులు తమ స్వ ప్రయోజనాల కోసం మార్చారని, ఇలా రాజ్యాంగాన్ని తమ అవసరాల కోసం మార్చిన ప్రతి సందర్భంలో న్యాయస్థానాలు రాజ్యాంగానికి రక్షణ కవచం లా నిలుస్తూ రాజ్యాంగం తన మౌలిక స్వరూపాన్ని కోల్పోకుండారక్షి ంచుకుంటుందని అన్నారు, రాజ్యాంగం ప్రవేశిక లక్ష్యాలను దెబ్బతినకుండా,ప్రాథమిక హక్కులకు భంగం



కలకుండా న్యాయవాదులు,న్యాయస్థానాలుపనిచేస్తున్నాయని,విద్యార్థులు, యువకులు, ప్రజాతంత్ర శక్తులు కూడా రాజ్యాంగ పరిరక్షణ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ హక్కులు దోపిడీకి గురైతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థి యువత పైన ఉన్నదని ఆయన సూచించారు, ఈ కార్యక్రమం లో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అప్పారావు కళాశాల అధ్యాపకులుపి.గోపాలకృష్ణ,సురేష్, నరేష్,లెనిన్,శ్రీనివాస్, రాధిక,నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహణ



**నడిగూడెం, నవంబర్ 26, ప్రభాతవార్త:**

స్థానిక కొల్లు లక్ష్మీ నరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని జాతీయ సేవా పథక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగం ప్రవేశిక ప్రతిజ్ఞను చేశారు. భారత రాజ్యాంగం గొప్పతనాన్ని , అంబేద్కర్ త్యాగాన్ని, భారతదేశ భవిష్యత్తు కొరకు రూపొందించిన అత్యున్నత గ్రంథమైన రాజ్యాంగాన్ని రచించడం తో భారతదేశం సర్వసత్తాక,సామ్యవాద, లౌకిక,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పడిందని ప్రిన్సిపాల్ అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు చేసిన విశేష కృషిని కొనియాడుతూ రేపటి భావిభారత పౌరులైన కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్డాక్టర్ షేక్ జాన్ పాషా,అధ్యాపకులు బుస్స.మహేష్, డాక్టర్ కొల్లు శ్రీనివాస్ ,కృష్ణ, శ్రీనివాసరావు, మదార్ వీరన్న , రజిత,శైలజ,నాగరాణి,హేమలత,సుజాత, ఆఫీసు సిబ్బంది సుజాత,నాగరాజు, వెంకటేశ్వర్లు, ఉపేందర్ రాములు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనల కు లోబడి నడుచుకోవాలి


**మునగాల, నవంబర్ 26, ప్రభాతవార్త**

:ఎన్నిక నిబంధనల కు లో బడి నడుచుకోవాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు.మునగాల మండల పరిధి లోని బరాఖత్ గూడెం గ్రామంలో పోలీసు ప్రజా భరోసా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల మేరకు మెలగాలన్నారు. ఎన్నికల సమయంలో అధికారులకు పోలీస్ సిబ్బందికి ప్రజల సహకరించాలన్నారు. గ్రామాల్లో రాజకీయ వివాదాలు తావివ్వకుండా చూడాలన్నారు. పల్లె వాతావరణం దెబ్బతినకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**మునగాల, నవంబర్ 26, ప్రభాతవార్త :**





మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం టీఎస్ యుటిఎఫ్ మునగాల మండల మహాసభ నిర్వహించారు,ఈ మహాసభకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పాండురంగ చారి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి అమలు చేయాలని ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపుఇవ్వాలన్నారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు, అనంతరం టీఎస్ యుటిఎఫ్ మునగాల మండల అధ్యక్షులుగా ఎండి అబ్దుల్ సత్తార్, ప్రధాన కార్యదర్శిగా వై విక్రం రెడ్డి, మహిళాఅధ్యక్షురాలుగా ఎం లక్ష్మి తోపాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి, మండల యుటీఎఫ్ నేతలు హుస్సేన్, రామకృష్ణ నాయక్, టి ప్రవీణ్, జి సాంబశివరావు,టీ నాగ,బ్రహ్మచారి, ఎండి అబ్దుల్ ఖాదర్, గోపి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేలం ద్వారా పదవులను దక్కించుకుంటే క్రిమినల్ చర్యలు

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



: సర్పంచ్ , వార్డు సభ్యుల పదవులను వేలం ద్వారా దక్కించు కోవాలని చూసినా, వేలం వేసే ప్రయత్నం చేసినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జరు గుతున్న ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని సూచించారు. అలా కాకుండా వేలం పద్ధతిలో దక్కించుకోవడం నేరమని అన్నారు. ఎక్కడైనా వేలం పాటలు జరిగినా, ప్రయత్నాలు చేసినా టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఆత్మకూరు మండలంలో బీజేపీ ఎన్నికల సన్నాహక సమావేశం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



: ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మ ండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలానికి చెందిన 23 గ్రామాలకు 23 సర్పంచ్ అభ్యర్థులను, అలాగే 192 వార్డులకుగాను వార్డ్ మెంబర్ నామినేషన్లు దాఖలు చేయాలని బీజేపీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. ముందున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రతి సర్పంచ్, ప్రతి వార్డ్ మెంబర్ స్థానాన్ని పార్టీ గెలుచుకునేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సమావేశం స్పష్టం చేసింది.ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బొబ్బలి ఇంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు, మండల పార్టీ కార్యదర్శి మేడి సాగర్, మండల కోశాధికారి గజ్జెల్లి మధు, భూత అధ్యక్షులు బూడిది నరసింహ, బీజేపీ నాయకులు బబ్బూరి వీరస్వామి, సంఘపాక రాజమల్లు, బబ్బూరి మల్లేశం, ఎలిమినేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత గ్రంథాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**భువనగిరి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త**



:త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి మండల పరిధిలో ని బండ సోమారం, పెంచికలపహాడ్ గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీత,ఆధ్యాత్మిక గ్రంథముల ప్రచారం నిర్వహించారు.ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా దేవాలయముల విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకునే విధంగా ఏడు గోపురాలు, ఏడు ద్వారాలు, ధ్వజస్తంభము, గంట, ప్రదక్షి ణలు మొదలగు వాటికి సంబంధించిన రహస్య జ్ఞానము తెలియబడుతుంది అని శరీరము దేవాలయమైతే అందులో ఉన్న ఆత్మను దేవుడిగా తెలుసుకోవడమే నిజమైన జ్ఞానము అని తెలియజేశారు. కర్మ యోగం విశిష్టతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అని తెలిపారు.కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షుడు దేవేందర్ కమిటీ సభ్యులు శంకర్, లక్ష్మీ నారాయణ, భాస్కర్, శివరామకృష్ణ, రామకృష్ణ, లింగస్వామి, సూరజ్, సుకన్య, రాజేశ్వరి, మంజుల పాల్గొన్నారు.

## క్రీడానిధులు విడుదల

**నడిగూడెం, నవంబర్ 26, ప్రభాతవార్త**

:క్రీడా సామాగ్రి సమకూర్చుకునేందుకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా 202526 విద్యా సంవత్సరానికి గాను క్రీడానిధులు మంజూరు చేశారు. జిల్లాలోని 606 పాఠశాలలకు 50!! నిధులు విడుదల చేశారు. తొలి విడతగా 68.10 లక్షలు మంజూరు చేశారు. 369 ప్రాథమిక పాఠశాలలకు రూ. 18.45 లక్షలు, 64 ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ. 6.40 లక్షలు, 14 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు రూ. 39.25 లక్షలు మంజూరు చేశారు. 16 హయ్యర్ సెకండరీ(కేజీబీవీ, గురుకుల) పాఠశాలలకు నాలుగు లక్షల చొప్పున మంజూరు చేశారు. ఈ విద్యా సంవత్సరం తొలి విడతగా మంజూరు చేసిన ఈ నిధులను ప్రాథమిక పాఠశాలలకు రూ. 5 వేలు, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ. 10 వేలు, ఉన్నత పాఠశాలలకు, హయ్యర్ సెకండరీ పాఠశాలలకు రూ. 25 వేలు చొప్పున అందజేస్తారు. ఈ నిధులతో విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు పెంపొందించడంతోపాటు క్రీడా సామాగ్రిని సమకూర్చుకోవాలి. నిధుల మంజూరు తో క్రీడా సామాగ్రి కొనుగోలు చేసుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

## భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కోదాడ టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం, సంవిధాన్ దివస్,జాతీయ న్యాయ దినోత్సవం వేడుకలను నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయులు మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొందిన భారత ప్రజల అన్ని రంగాల హక్కులను పరిరక్షి ంచేందుకు భారత రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. ప్రపంచంలోని పలు దేశాలలో అమల్లో ఉన్న రాజ్యాంగాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిలో భారత దేశ ప్రజలకు అవసరమైన అంశాలను క్రోడీకరించి ప్రపంచంలోనే పటిష్టమైన రాజ్యాంగాన్ని నాటి నిపుణులు రూపొందించబడిందని అన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి వ్యక్తి తన హక్కులను పొందడంతో పాటు తన విధులను సక్రమంగా నిర్వర్తించి ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రస్థానలు నిలిపేందుకు ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్న వయసులో బాల్య వివాహాలు చేసుకుంటే పలు అనర్థాలు

**పెద్దవూర,నవంబర్ 26 ప్రభాతవార్త**

చిన్న వయసులోనే వివాహాలు చేసుకుంటే పలు అనర్థాలు గురవుతారని అంగన్వాడి సూపర్వైజర్ శశికళ అన్నారు. బుధవారం పోతునూరు గ్రామంలో అంగన్వాడి సూపర్వైజర్ శశికళ సమక్షంలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకొని సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్లనే ఎన్నో అనర్థాలు కలుగుతాయని అందుకుగాను బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించి, 18 నుండి 21 సంవత్సరాలు నిండిన వారికి వివాహాలు జరిపించాలని, తల్లిదండ్రులతోపాటు ప్రజలకు కూడా అవగాహన కల్పించాలన్నారు.



బాలలపై లైంగిక హింస బాల్యవివాహాలు గూర్చి చర్చించి గ్రామంలో ఏమైనా ఇటువంటివి జరిగితే కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మి ,ఎ.ఎస్.పోలీస్ కిషన్, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం లూసీ, మహిళా సంఘాలు, గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పిట్టలగూడెం మైనార్టీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**గుర్రంపోడు, ప్రభాతవార్త, నవంబర్ 26:**



గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్, అధ్యాపకులు మన్న వేణుగోపాల్, బజ్జూరి గోవర్ధన్, బోడ వెంకన్న, అతియా అంజుమ్, సమీనా సుల్తానా, సిబ్బంది నక్కల రాజు, మర్రెడ్డి శ్రీలత, అబ్దుల్ కరీం, రాములు, ఖాజా పాషా, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి:

**మాజీ ఎమ్మెల్యే హాలియా, ప్రభాతవార్త,**

నవంబర్ 26: టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుధవారం తన నివాసంలో పెద్దవూరా మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దవూరా మండలం చలకుర్తి గ్రామం నుండి చల్ల అంజి రెడ్డితో పాటు సుమారు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరగా, బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని గులాబీ కడువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, మాజీ ఎంపీపీ సుందర్ రెడ్డి, అబ్బాస్, పొదిల్ల శ్రీను, కొట్టే బాలయ్య, మెండే సైదులు, శ్రీకర్ నాయక్ మరియు మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల బలిపేతానికి కృషి చేయాలి



**హాలియా (తిరుమలగిరి సాగర్) నవంబర్ 26, ప్రభాతవార్త :**

మండల పరిధిలో గల శ్రీరాంపురం ప్రాథమిక పాఠశాల లో బుధవారం విద్యార్థులకు గజ్జల వెంకటేశ్వర రెడ్డి సహకారంతో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నాగమణి షూస్ పంపిణీ కార్యక్రమం చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లతో దీటుగా ప్రభుత్వ పాఠశాలలు చదువులో ఆట లలో పాటలలో అన్ని విధాలుగా ఉండేలా విద్యార్థులని తీర్చి దిదెల ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు బోధనలో ఎలాంటి లోటుపాటు లేకుండా శ్రద వహించి ప్రభుత్వ పాఠశాలను భాలోపేతం చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి ఫరీద్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నాగమణి, ఉపాధ్యాయురాలు మల్లీశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్, నాట్కో ట్యూటర్ జ్యోతి, శివారెడ్డి, ప్రశాంత్, వెంకటేశ్వర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇకే వైసీ ప్రక్రియ

**నడిగూడెం, నవంబర్ 26, ప్రభాతవార్త**

:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత ఉండేలా కూలీల ఇ కేవైసీ ప్రక్రియ జిల్లాలో కొనసాగుతుంది. ఇప్పటివరకు 87!! మాత్రమే ప్రక్రియ పూర్తయింది. జిల్లాలో కూలీలు 3,32,042 మంది ఉన్నారు. ఇప్పటివరకు 2.90 లక్షల మంది ఈ కేవైసీ పూర్తి చేసుకున్నారు. మిగిలిన వారిలో కొందరు స్థానికంగా లేకపోవడం మరికొందరు వలసలు వెళ్లడం, ఆధార్ కార్డు అప్డేట్ చేయించకపోవడం తదితర కారణాలతో ఈ కేవైసీ ఆలస్యమవుతుంది. గ్రామాల్లో ఉపాధి సిబ్బంది ఈ కేవైసీ చేయించుకొని కూలీలకు సమాచారం ఇస్తున్నారు. 100!! ప్రక్రియ పూర్తి చేసేలా ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**పెద్దవూర నవంబర్ 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల యందు బుధవారం విద్యార్థులతో స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు పలు పాత్రలను పోషించారు. సందర్భంగా పలు పాత్రల్లో పోషించిన విద్యార్థులు మాట్లాడుతూ మాకు ఒక్కరోజు ఇచ్చిన పాత్రలను సక్రమంగా నిర్వహించామని భవిష్యత్తులో ఏమి కావాలో ఆ పాత్రలను పోషించామని తెలిపారు. విద్యార్థులు పలు పాత్రలో పోషించిన వారిలో స్కూల్ ప్రిన్సిపాల్ మంగ్త భూక్యా, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ మధుసూదన్,నాగి రెడ్డి,పరశురామ్,డాక్టర్ యాదగిరి,ప్రభాకర్, లక్ష్మి ,చైతన్య,లతీఫ్,సైదులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## విబిఎన్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత.

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త నవంబర్ 26**

నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ కు చెందిన రాములు బుధవారం నాడు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగయ్య ద్వారా మరణించిన రాములు ఆర్థిక పరిస్థితి తెలుసుకొని వి.బి.ఎన్.ఫౌండేషన్ డైరెక్టర్ దాసరి నినన్ అంత్యక్రియలకు కావలసిన తక్షణ సహాయం క్రింద 5000 రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో విబిఎన్ ఫౌండేషన్ వాలంటీర్ సైదేందర రావు(చిట్టి) పాల్గొన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన



## మాజీ ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 26:**

హాలియా మున్సిపాలిటీ చైతన్య ఫంక్షన్ హాల్లో జరిగిన పెద్దవూరా మండలం చలకుర్తి గ్రామం రాయనబోయిన లక్ష్మమ్మ కుమారుడు శ్రీను యాదవ్(రిలి శిటీ) రవళి వివాహ మహోత్సవ వేడుకలో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, షేక్ అబ్బాస్, నడ్డి బాలరాజు యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్లు పొదిల్ల శ్రీనివాస్, సురభి రాంబాబు, శ్రీకర్ నాయక్, పుల్లా రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎల్లయ్య, రమేష్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన వర్ర వెంకట్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 26:**

అనుముల మండలం హజార్ గూడెం గ్రామ వాస్తవ్యులు షేక్ హైమద్ హుస్సేన్ (హాము) కుమారుడు షేక్ ఇర్ఫాన్ హుస్సేన్ (లాలు) మంగళవారం సాయంత్రం ఆకస్మిక మరణం చెందాడు. బుధవారం వారి స్వగృహంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు వర్ర వెంకటరెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట హజార్ గూడెం మాజీ ఉపసర్పంచ్ షేక్ జలీల్, గుంటుక మధుసూదన్ రెడ్డి, ఎడవెల్లి రాంబాబు, మోదాల ఆంజనేయులు, కున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## పంచాయతీ ఎన్నికలు నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం సర్వసిద్ధంగా ఉన్నది.

**సూర్యాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డిసెంబరు 11, 14, 17 తేదీల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం సర్వసిద్ధంగా ఉన్నదని . మొదటి విడత ఎన్నికలకు ఈ నెల 27వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదట ఎనిమిది మండలాల్లో ఎన్నికలు నిర్వ హించనున్నారు. ఇదిలా ఉండగా షెడ్యూల్ ప్రకటనతో మంగళవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని.జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం ఓటర్లు 6,94,815 ఉండగా అందులో 3,40,743 పురుషులు, 3,54,050 మంది మహిళలు, 22 ఇతరులు ఉన్నారు. జిల్లాలోని 23 మండలాల్లోని 486 గ్రామపంచాయతీలతో పాటు 4,388 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎన్నికల నిర్వహరాష్ట్రంలో లోకల్ బాడీ ఎన్నికలకు జరగనున్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఏర్పాట్లు ఇప్పటికే చేశామని జిల్లాలో మున్సిపాలిటీ పరిధిలో కాకుండా గ్రామ మండలాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలీస్ శాఖ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేందుకు సహకరించాలని. విజ్ఞప్తి చేశారు. అలాగే పోటీ చేసే అభ్యర్థి ఖర్చు మైకు వస్తువులు పాంప్లెంట్లు. క్యాంపెయిన్ ఇతర ఖర్చులకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన ఖర్చు ప్రకారమే ఉండాలని,సర్పంచ్ అభ్యర్థులు జనరల్ స్థానాల్లో 2000, రిజర్వేషన్ స్థానాల్లో 1000,వార్డు మెంబర్స్ జనరల్ స్థానాల్లో 500,రిజర్వేషన్ స్థానాల్లో 250 రూపాయలు నామినేషన్ డిపాజిట్ చెల్లించాలని,గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపులు కూడా మూసి వేయించడం జరుగుతుందని, అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి నగదు రవాణాపై నిఘా ఉంచామని అధికారులు పోలింగ్ సిబ్బంది, పత్రిక విలేకరులు ప్రతి ఒక్కరూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు తమ వంతు కృషి చేసి కృషిచేసి విజయవంతం చేయవలసిందిగా కలెక్టర్ కోరినారు.ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డివిజనల్ పిఓ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ట

**కొండమల్లేపల్లి, 26 నవంబర్, ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామ చంద్రమోళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం రోజున అయ్యప్ప స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం పునః ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు పాలకుర్తి దేవి ప్రసాద్ శర్మ,,కిరణ్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు నాయిని మాధవరెడ్డి, నీల లక్ష్మయ్య, బుచ్చిరెడ్డి, చందా ధనుంజయ, నీల విజయ్,అయ్యప్ప గురు స్వామి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, పూజారులు పాల గణపతి శర్మ, పాల జయప్రకాష్, శర్మ,దేరం జయప్రకాష్ శర్మ, దృత్విక్ శర్మ, అయ్యప్ప స్వాములు ఉట్కూరు వేమన్ రెడ్డి, బూడిద శ్రీనివాస్ యాదవ్, ఊరే నరేష్,మేస్త్రి లక్ష్మయ్య, సత్యం, కుంభం యాదగిరి గౌడ్, బోడ అశోక్, వద్యా అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రాజాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త :**



రాజాపేట లో బుధవారం 76 వ, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా. బి. ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూల మాలా దరణ కార్యక్రమం నిర్వహించారు . ముఖ్య అతిథి బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్ , అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్యాల భరత్ కుమార్ , మాజీ అధ్యక్షులు చింతల దాసు, కూతురు లింగం, మాజీ ఎంపీటీసీ ఎర్రగోకుల కృష్ణ, ఎర్రగోకుల జశ్వంత్ , డా. చింతల రవి , కార్యదర్శి గొల్లపల్లి రాజు , ఎర్రగోకుల వినోద్,చింతల కిష్టయ్య,కోయ మధు, అంకతి భాస్కర్ ,దేవి ప్రశాంత్, సత్తయ్య, నాగరాజు, కృష్ణ, భాను, సాయి, ప్రశాంత్, భాస్కర్, చరణ్, వేణు, మధు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజాభివృద్ధి కాంక్షతోనే పార్టీ మార్పు కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ

**నార్కట్పల్లి,ప్రభాతవార్త నవంబర్ 26** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణలో నెలకొన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎవరు వచ్చినా పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తామని ఆయన అన్నారు. బుధవారం నార్కెట్పల్లి మండలంలోని గోపులయపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మచచ్చ ముత్యాలు తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు,వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం పై సర్వత్రా చర్చలు జరుగుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ వివిధ పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్న సందర్భంగా ఒకవైపు పార్టీ కోసం, ప్రజల కోసం, ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆశావాహులు, వారితోపాటు వలస పక్షులై పార్టీలోకి వస్తున్న నాయకులు, ఎన్నికల్లో ఎవరికి అవకాశం ఇవ్వాలా అనే అంశం ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యేకు తలనొప్పి వ్యవహారంగా మారింది.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**చండూరు రూరల్,26 నవంబర్ ప్రభాతవార్త:**



చండూరు మండలంలో గల కొండాపురం లోనీ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు , ఉపాధ్యాయులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాజ్యాంగం స్ఫూర్తి తో బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా 1949 నవంబర్ 26న భారత ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందనీ,ఆమోదం తర్వాత 1950 జనవరి 26న అమలులోకి తెచ్చిందని రాజ్యాంగం ఆవశ్యకతను పాఠశాల విద్యార్థులకు వివరించారు. భారత రాజ్యాంగం ఆమోదించబడినప్పుడు 395 ఆర్టికల్స్ , 8 షెడ్యూల్స్ ఉన్నాయని విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ. భద్రయ్య వి. భగవంత రెడ్డి ,జే పావని, డి. అరుణ, ఎం. సునీత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రెయిన్బో పాఠశాలలో స్టూడెంట్ అసెంబ్లీ

**కొండమల్లేపల్లి, 26 నవంబర్, ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రజాస్వామ్య విధానం, అసెంబ్లీ వ్యవస్థను పరిచయం చేయడమే లక్ష్యంగా స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు, రిపోర్టర్ల పాత్రలను పోషించి అసెంబ్లీ నడిపించారు. విద్యార్థులు అసెంబ్లీలో నిరుద్యోగం, రహదారుల అభివృద్ధి, వ్యవసాయ, విద్యా, ఆర్థిక వ్యవస్థ,క్రమశిక్షణ, దేశ అభివృద్ధికి అవసరమైన భవిష్యత్తు లక్ష్యాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం ,నాయకత్వ నైపుణ్యం నిర్ణయ సామర్థ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించి నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొరస్పాండెంట్ లీ. ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ,"ఈ మాక్ అసెంబ్లీ విద్యార్థుల్లో సంభాషణ నైపుణ్యం నాయకత్వ సామర్థ్యాన్ని పెంపొందించడం మాత్రమే కాకుండా, నిజాయితీ, బాధ్యత రాజ్యాంగ విలువలకు గౌరవం వంటి లక్షణాలను కూడా నేర్పుతుందన్నారు ,ఇటువంటి వేదికలు యువతను బాధ్యతగల భవిష్యత్ పౌరులుగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠ్యపుస్తకాలక తీతంగా ప్రత్యక్ష అభ్యాసాన్ని అందించిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## రాష్ట్రస్థాయి స్టాప్ బాల్ క్రీడలకు ఎంపికైన దండ్ల అజయ్

**తుర్కపల్లి.నవంబర్ 26 ప్రభాతవా ర్త** తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ఎన్ ఐ ఎస్ కోచ్ దండ్ల అజయ్ రాష్ట్రస్థాయి స్టాప్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 11న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 12వ సీనియర్ స్టాఫ్ బాల్ జిల్లా స్థాయి పోటీల్లో దండ్ల అజయ్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 2025 26 తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టాఫ్ బాల్ ఛాంపియన్షిప్ నవంబర్ 28 నుండి నవంబర్ 30 వరకు ఆదిలాబాద్ జిల్లాలో టి టి డబ్ల్యు యు ఆర్ జె సి బి ఈ సి హెచ్ ఓ డి ఏ లో పాల్గొననున్నట్లు స్టాప్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కోచ్ వీరేశం, అజయ్ తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.గ్రామస్తులు, తోటి పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు




## సర్పంచ్ ఎన్నికలలో వెల్మకన్నె, తెరటుపల్లి గ్రామాల్లో బరిలోకి సిపిఎం అభ్యర్థులు

**గట్టుప్పల్ ప్రభాతవార్త 26**



గట్టుప్పల మండలం స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన నేపథ్యంలో గట్టుప్పల మండలంలోని వెల్మకన్నె, తెరటుపల్లి గ్రామపంచాయతీలలో సిపిఎం పార్టీ తరఫున అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం ప్రకటించారు.సిపిఎం అభ్యర్థులు రంగంలోకి దిగడంతో స్థానిక రాజకీయాలు చురుకుగా మారాయి.అభ్యర్థుల ఎంపికపై మాట్లాడుతూ ఆయన ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేస్తూ, ప్రజల్లో తలలో నాలుకలా కలిసిపోయే మా సిపిఎం అభ్యర్థులను ఈ సారి సర్పంచ్ స్థాయిలో గెలిపించాలని ఓటర్ మహాశయులకు మనవి చేస్తున్నాము" అని తెలిపారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలు

**చండూరు, 26 నవంబర్, ప్రభాతవార్త:**



చండూరు పట్టణంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బుధవారం షష్టి పర్వదినం సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి స్వామిని దర్శనం చేసుకున్నారు. తెల్లవారు జాము నుండి భక్తులు తరలి రావడంతో ఆలయ వాతావరణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఉత్సవాలలో భాగంగా మొదటగా పంచామృతాభిషేకం,అనంతరం పాలాభిషేకం నిర్విఘ్నంగా నిర్వహించారు. అభిషేక సమయంలో దేవాలయ ప్రాంగణం గోవింద నామస్మరణ శంఖ నాదాలతో మార్మోగింది. ప్రత్యేక పూజలు,అర్చనలతో పాటు వేద పండితుల ఆధ్వర్యంలో మహా హోమాలు నిర్వహించగా, పట్టణ ప్రజలు,భక్తులు విశేషంగా పాల్గొన్నారు.స్థానిక భక్తులు ఈ కార్యక్రమాలను దర్శించిన వారందరికీ శాంతి, ఐశ్వర్యాలు, ఆరోగ్యం కలగాలని స్వామిని ప్రార్థించారు. స్వామివారి ఆశీస్సులు అందరికీ కలగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.భక్తుల రద్దీ కారణంగా ఆలయ కమిటీ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, సేవా దళాలు క్రమశిక్షణతో భక్తులను మార్గనిర్దేశం చేశాయి. మొత్తం ప్రాంగణం పండుగ వాతావరణంలో కళకళలాడుతూ షష్టి ఉత్సవాలు విజయవంతంగా పూర్తయ్యాయి.

## మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పోటీ చేయాలి

**తుర్కపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త** మండలంలోని ఉన్న అన్ని గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు సుర్వి శ్రీనివాస్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ లు అన్నారు.బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలు ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచి వార్డు సభ్యులు అవసరమయ్యే పత్రాలను సమన్వయం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీ నారాయణ గౌడ్, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి బానోతు నరేందర్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, చాంద్ పాషా, యాట పెంటయ్య, శత్రు నాయక్, కందుకూరి చిన్న చలమయ్య, జక్కుల వెంకటేశం, బోల నరసింహ యాదవ్, డొంకెన రాజు, ఏడుమూల ఆంజనేయులు, బినారం కనకయ్య, మోత్కుపల్లి బిక్షపతి, గుండెబోయిన మల్లేశం, బినారం నరసింహులు, అనిల్, ఆకుల భాస్కర్, ఏలగల భాను, కందుకూరి వేణు, రాము నాయక్, కుమార్ ,పరమేష్ పాల్గొన్నారు




# దీక్ష దివస్ ను విజయవంతం చేయాలి

### ఎన్నికల కోసమే బతుకమ్మ చీరలతో హడావిడి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 26** ఈనెల 29న జరిగే దీక్ష దివస్ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య. బుధవారం నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో చిట్యాల, నార్కట్ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించిన నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కోసమే కాంగ్రెస్ నాయకులు బతుకమ్మ చీరలతో హడావుడి చేస్తున్నారని, ఎన్నికల సమయం లోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్షేమ పథకాలు గుర్తొస్తాయా అని ప్రశ్నించారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా ప్రజలు స్పష్టమైన అవగాహనతోనే ఉన్నారని, కాంగ్రెస్ సర్కారు ప్రజలకు ఉన్న బాకీతోనే తీవ్ర ఓటమిని మూటకట్టుకోవడం ఖాయం అని జోష్యం పాలూకారు. రిజర్వేషన్లలో కూడా అనేక అవకతవకలు



జరిగాయని ఆరోపించారు. బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు కృషి చెయ్యాలని, ఎవరెన్ని ప్రలోభాలు పెట్టినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా పోటీలో ఉండాల్సిందే అంటూ నాయకులలో ఉత్సాహం నింపారు. కేసీఆర్ గులాబీ జెండానే మన పేద వర్గాలకు శ్రీ రామరక్ష అని వారి అభివృద్ధి కోసమే, ఈ నెల 29న జరిగే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండల కమిటీ ఎన్నిక

**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 26**



తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం( టి ఆర్ కె ఎస్ ) నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నార్కట్పల్లి మండల కమిటీ పూర్తిస్థాయిలో ఎన్నిక ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ నాయకత్వంలో రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము, రాష్ట్ర రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్య క్షులు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాస్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణ ల సూచనలతో, నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నార్కట్పల్లి మండల కమిటీని నార్కట్పల్లిలోని జి. ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం సర్వసభ్య సమావేశం జరిపి, పూర్తిస్థాయి మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మనగోటి వెంకన్న అధ్యక్షతన నిర్వహించినారు. కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి, కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు తాడూరి చంద్రం, నిమ్మనగోటి సత్తయ్య (ఎల్.ఐ.సి) ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. తదుపరి నార్కట్పల్లి మండల పూర్తిస్థాయి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నార్కట్పల్లి మండల శాఖ అధ్యక్షులుగా మిడిదొడ్డి రాజు, అసోసియేట్ అధ్యక్షులుగా మిడిదొడ్డి లింగస్వామి, గౌరవాధ్యక్షులుగా చేతరాజు సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా మానవపల్లి సైదులు, కోశాధికారిగా బొడ్డుపల్లి శంకర్, ఉపాధ్యక్షులుగా రాచకొండ శంకర్, కొడిమాల చిరంజీవి, ఒరుగంటి సైదులు, రాధారపు నరసింహ, కార్యదర్శులుగా బొడ్డుపల్లి వెంకటేష్, రాధారపు సత్యనారాయణ, శిరసావాడ వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి యాదయ్య, గౌరవ సలహాదారులుగా రాధారపు భిక్షపతి, సిలివేరు పరమేష్ మరియు మరో పదిమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# రాజ్యాంగం దేశానికి పవిత్ర గ్రంథం

### డాక్టర్ బెల్లి యాదయ్య ప్రధానాచార్యులు



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 26** నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రాజనీతి విభాగం మరియు ఎన్.ఎస్.ఎస్. సంయుక్తంగా నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవానికి అధ్యక్ష వహించి డాక్టర్ బెల్లి యాదయ్య మాట్లాడుతూ దేశ పరిపాలన, చట్టాల రూప కల్పనకు మూలాధారం భారత రాజ్యాంగం, దేశంలో సమస్త ప్రజానీకానికి మత గ్రంథాలను మించిన పవిత్ర గ్రంథమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు.. ప్రతి విద్యార్థికి అవగాహన తప్పనిసరిగా ఉండాలని, రాజ్యాంగ అక్షరాస్యత ఉంటే హక్కులతోపాటు విధులను గుర్తెరిగి విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా రాణించగలుగుతారని, చట్టసభలు, చట్టాల నిర్మాణం, అమలు, సంక్షేమం, దేశ సమగ్రత పట్ల పరిపూర్ణ అవగాహనతో దేశాభివృద్ధిలో క్రియాశీలకంగా వ్యవహరించగలుగుతారని ప్రధానాచార్యులు అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగు, సీనియర్ అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హరిత రాజ్యాంగ పరిషత్తు, రచనాసంఘం, రచనా సంఘ అధ్యక్షులుగా బాబాసాహెబ్ అంబేద్కర్ మేధాశక్తి, రాజ్యాంగ స్వరూప స్వభావాలను సభకు వివరించారు. కార్యక్రమానికి రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి అనుసంధానకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాసాచారి, శంకర్, సుభాషిణి కార్యాలయ సిబ్బంది సుదర్శన్, కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# డిండి యువత చేయూత

**డిండి, నవంబర్ 26, ప్రభాతవార్త,**

డిండి యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో 17మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడిన విషయం విధితమే. అందులో భాగంగా వీరటి వెంకటమ్మ మరణించటంతో మన కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ఏ.టి. కృష్ణ, జబ్బు శ్రీశైలం, అబ్దుల్ ఖయ్యుమ్, కొంపల్లి వేణుగోపాల్, కొత్త మధు, గుర్రం శేఖర్, కటికర్ల లింగమయ్య, మునగపాటి శ్రీను, చింతపల్లి నరేష్, బికుమాండ్ల రంగయ్య, నూకం అంజనేయులు , బొల్లే శైలేష్, పులిగిల్ల శ్రీపతి రావు, రమేష్ గోల్డ్, మాడిసెట్టి సత్యం యస్.ఐ. తదితరులు పాల్గొన్నారు.



# ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎంపిక

**చిట్యాల, నవంబర్ 26, ప్రభాతవార్త**




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాల నూతన నగర కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా కన్వీనర్ జినుకుంట్ల జయేందర్ హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నగర అధ్యక్షునిగా జాల మల్లేష్ , నగర కార్యదర్శిగా వంగూరి గణేష్ నగర సంయుక్త కార్యదర్శిగా సిద్ధు, యశ్వంత్ , గర్ల్స్ కన్వీనర్ గా సైనాజు కావ్య లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు కొంపెల్లి సూర్య, నవ్య శ్రీ, రమ్య శ్రీ, ధరణి, తరుణ్, ఫణింద్ర, ముజాహిదుద్, శశి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను మూసివేస్తామని ప్రమాణం చేసే అభ్యర్థులనే గెలిపించాలి



**చిట్యాల, నవంబర్ 26, ప్రభాతవార్త** గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు కోసం అత్యంత కీలకమైన అంశం బెల్ట్ షాపుల మూసివేత కు ముందుకు వచ్చి ప్రమాణం చేసే సర్పంచ్ అభ్యర్థులనే ప్రజలు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పిలుపునిచ్చారు. గ్రామలలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ దుకాణాల వల్ల కుటుంబాలు దెబ్బతింటున్నాయనీ, యువత చెడు మార్గాల బారిన పడుతున్నారనీ, సమాజంలో అనేక అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని పూర్తిగా అరికట్టాలి అనేవారే నిజమైన ప్రజాప్రతినిధులు. అందుకే బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేస్తామని స్పష్టంగా హామీ ఇచ్చే అభ్యర్థులకు మాత్రమే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఓటు వేయాలనీ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తన నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యం కోసం బెల్ట్ షాపులను మూసివేయించిన ఏకైక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అన్ని రాజకీయ పార్టీల నేతలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

# మీ ఆరోగ్యం పైలం..... రక్షక భటులకు వైద్య పరీక్షలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 26** శాంతి భద్రతలు కాపాడుతూ



నిత్యం ప్రజల సంరక్షణ చేసే పోలీసు అధికారుల ఆరోగ్యం కూడా భద్రంగా చూసుకోవాలని మండల వైద్య అధికారి డాక్టర్ విజయకుమార్ అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలో సేవలందిస్తున్న పోలీస్ సిబ్బందికి డిజిటల్ ఎక్స్రే మిషన్తో పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి తెలియజేశారు. నిరంతరం పని ఒత్తిడి మధ్య అప్పుడప్పుడు కొంత విరామం తీసుకుని మానసిక ప్రశాంతత కోసం ధ్యానం యోగ వంటివి కూడా చేయాలని సూచించారు. రక్షక భటుల ఆరోగ్యమే మండల ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అజయ్, యాదగిరి, ఆరోగ్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

### ఎస్ఐ రవి కుమార్

**చిట్యాల, నవంబర్ 26, ప్రభాతవార్త** ఎవరైనా సరే అక్రమంగా గోవులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. సమాచారం మేరకు బుధవారం ఉదయం స్థానిక రైల్వే కూడలి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు డీసీఎం వాహనాలలో సుమారు 26 ఆవులను వాటికి ఎలాంటి నీరు ఆహారం పెట్టకుండా హైదరాబాద్ కు తరలిస్తుండగా పట్టుకున్నారు. ఇట్టి గోవులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ సమీపంలో ని గుంటుపల్లి లో కొనుగోలు చేసి గోవులను హైదరాబాద్ లోని శంషాబాద్ వద్ద గల గోవధ చేయడానికి తరలిస్తున్నట్లు విచారణలో తెలుసుకున్నారు. అట్టి వాహనాలను సీజ్ చేసి నలుగురు వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు. పట్టుకున్న 26 ఆవులను గోశాల తరలించినట్లు ఆయన వివరించారు.

# తెలంగాణ రాష్ట్రంలో 60 వేల కోట్ల రూపాయలతో ఆర్ బి రహదారుల నిర్మాణం

రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ టౌన్ నవంబర్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 60 వేల కోట్ల రూపాయలతో ఆర్ బి రహదారులను అభివృద్ధి చేస్తున్న ట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని నాగార్జునసాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేశిపురం ఎల్లమ్మ దేవాలయం వరకు మహబూబ్నగర్ నల్గొండ రహదారిని నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, సెంట్రల్ మీడియన్,సెంట్రల్ లైటింగ్ తో సహ నిర్మిం చేందుకు ఉద్దేశించి 50 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లా డుతూ.. వారం రోజుల్లో సాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేశిపురం వరకు నిర్మించే నాలుగు లైన్ల రహదారి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ధర్వేశిపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని దర్వేశిపురం వద్ద ఇదివరకే 12 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డుతో పాటు, సెంట్రల్ లైటింగ్,సెంట్రల్ మీడియన్ కట్టించామని తెలిపారు. అలాగే కొత్తపల్లి, ముషంపల్లి రహదారుల తోపాటు, జిల్లాలో అన్ని రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అన్ని గ్రామాలకు రోడ్లతో పాటు, మురుగు కాలువలను నిర్మిస్తున్నామని, ఏఎంఆర్పి కాల్వల లైనింగ్ కు 450 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. నల్గొండ పట్టణంలో ప్రధాన రహదారుల అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని, బైపాస్ రహదారి చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్స రాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలే బస్సులను నిర్వహించుకునేలా బస్సులు ఏర్పాటు చేసామని, 5 లక్షల రూపాయలతో ఒక్కొక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, రైతు భరోసా, సన్న బియ్యం, సన్న ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఇల్లు లేని పేదవారు ఉండకుండా ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తా మన్నారు. ప్రతి గ్రామంలో రేషన్ షాపు ఉండేలా చూశామని, తన నియోజకవర్గంలో 18 కొత్త రేషన్ షాపులు ఏర్పాటు చేశామన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, వచ్చే మూడేళ్లలో గ్రామాల స్వరూ పాలను మారుస్తామని తెలిపారు. నల్గొండ పట్టణంలో దశలవారీగా ఇల్లు లేని వారందరికీ ఇండ్లు కట్టిస్తామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరిగిందని, నల్గొండ నియోజకవర్గంలో కనగల్, తిప్పర్తి, నల్గొండ మండలాలలో మహిళల చేత రైస్ మిల్లుల నిర్వహణకు రైస్ మిల్లు కట్టించి ఇస్తామని, తద్వారా వారికి వచ్చే లాభాన్ని మహిళా సంఘాలు పంచుకునేలా చర్యలు తీసుకుంటా మన్నారు .ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో నిర్మించిన బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను డిసెంబర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. నీటిపారుదల అభివృద్ధిలో భాగంగా సొంత నిధులు వెచ్చించి ఏఎంఆర్పి కాలువల లైనింగ్, కంప చెట్లను తొలగించడం, బ్రాహ్మణ వెల్లెముల ద్వారా చెరువులను నింపడం వంటివి చేసామని ఆయన వెల్లడించారు. ఆర్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు విధులను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలి

స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్




నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 26. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. మొదటి విడత ఎన్నికల నామినేషన్లు గురువారం నుండి ప్రారంభమవుతున్న దృష్ట్యా సంబంధిత నోడల్ అధికారి అవసరమైన అన్ని మెటీరియల్స్ తో సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ,రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14 న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా ఆర్వోలు,ఏ ఆర్ ఒ లు,పి ఓ ,ఏ పి ఓ లకు, జోనల్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఎన్నికలను సీరియస్ గా తీసుకోవాలని , నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్ ,ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం, సూక్ష్మ పరిశీలకులు, ఎంసీఎంసీ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కమిటీ ,ఎక్స్పెండిచర్ కమిటీ తదితర కమిటీల నోడల్ అధికారులుగా నియమించబడిన అధికారులు, వారికి సంబంధించిన విధులను ఇబ్బంది లేకుండా నిర్వర్తించాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ ఆయా నోడల్ కమిటీల అధికారులతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యలు ,ఎన్నికల పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా సమీక్ష నిర్వహించారు .ఎక్కడ అలసత్వానికి తావివ్వవద్దని,ఎన్నికల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు . నోడల్ అధికారులు మరోసారి వారికి కేటాయించిన విధులను పునఃచరణ చేసుకొని ఎన్నికల నియమ ,నిబంధనలను క్షుణ్ణంగా చదివి ఎక్కడ తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నాగార్జున ప్రభుత్వ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం

నల్గొండ టౌన్ నవంబర్ 26, ప్రభాతవార్త:




నాగార్జున ప్రభుత్వ కళాశాలలో కళాశాల యన్.యస్.యస్ యూనిట్స్, పొలిటికల్ సైన్స్ మరియు ప్రభుత్వ పాలనా శాస్త్రం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా. బిఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం చాలా విలువైనది మన రాజ్యాంగం ద్వారా ప్రజలకు కావాల్సిన హక్కులు చేకూరాయని రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను మరియు డా. బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను వ్యాప్తి చేయడానికి నవంబర్ 26 ను ఎంచుకున్నారు. అని మరియు భారత దేశం సర్వసత్తాక సామ్యవాద, లౌకిక,ప్రజా స్వామ్య గణతంత్ర రాజ్యము అని పౌరులందరికీ మన రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సిద్ధించాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు, కళాశాల సిబ్బంది రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మునిస్వామి, చరిత్ర శాఖాధిపతి డాక్టర్ బట్టు కిరీటం, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ వెల్దండి శ్రీధర్, పొలిటికల్ సైన్స్ శాఖ అధిపతి డాక్టర్ మల్లేశం, కెమిస్ట్రీ ఉపన్యాసకులు డాక్టర్ అనిల్ అబ్రహం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నర్సింగ్ కోటయ్య, కంబాలపల్లి శివరాణి, ఎం సావిత్రి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లెక్చరర్ అంకుష్ దినేష్, యన్ యస్ యస్ వాలంటీర్స్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు




# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం : ఎర్ర వెంకటయ్య

**చింతపల్లి (పి.ఏ.పల్లి) నవంబరు 26ప్రభాత వార్త :**



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భార తరాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య అన్నారు. బుధవారం భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 76సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్ర వెంకటయ్య మాట్లాడుతూ.. దేశంలోని సబ్బండ వర్గాల ప్రజలకు స్వేచ్ఛ,స్వాతంత్ర్యం, హక్కులను కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు ప్రతీ ఒక్కరు ఉద్యమించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణ మాదిగ, ఎర్ర జగన్, కాన్సీరామ్ యువజన సంఘం చైర్మన్ బావండ్ల పల్లి చేన్నయ్య, రామకృష్ణ,ఏనుగుల వెంకటయ్య, సిహెచ్ రాములు,ఆరకంటి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు

# కరాటే పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

తగుర్రంపోడు(పెద్ద అడిశర్లపల్లి)26 నవంబర్ ప్రభాతవార్త:



జిల్లా స్థాయి తైక్వాండో చాంపియన్షిప్ పోటీలను బుధవారం నాడు గుర్రంపోడ్ మండల కేంద్రంలోని లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో తైక్వాండో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వివిధ పతకాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో పిల్లలకు వ్యాయామం చాలా అవసరమని, ఆటలు శరీర దృఢత్వానికి , మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులను ఈ దిశగా తర్ఫీదు చేస్తున్న కోచ్ నాగిళ్ల రమేష్ ను కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జి ఉపాధ్యాయులు కదారి స్వామి, పిఈటీ బుషిపాక నరేష్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన కంకణాల..

**చింతపల్లి (పి.ఏపల్లి)నవంబరు 26ప్రభాత వార్త:** మండల పరిధిలోని గొడకొండ్ల యస్.వి.ఆర్ గార్డెన్స్ లో బుధవారం కురంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల యాదయ్య కుమార్తె మోనిక రాకేష్ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులుహాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు శ్రీనివాస్, కాశగోని వెంకటయ్య,నాదిరి శ్రీశైలం,బాదేపల్లి నీరంజన్, కంకణాల రాజు, ముద్దం జోగయ్య,సిమర్ల శ్రీను యాదవ్,సివర్ల పర్వతాలు, జిట్టా జగదీష్,గడ్డం శేఖర్,గనగోని అశోక్, తదితరులున్నారు.



## శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలి

**మోత్కూర్ నవంబర్ 26 ప్రభాతవార్త**

:పాఠశాల స్థాయి నుంచి సైన్స్ పట్ల ఇష్టాన్ని శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించాలని లక్ష్యంతో చెకుముకి ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరజ్ భాస్కర చారి తెలిపారు. మంగళవారం మోత్కూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రారంభిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తీపి రెడ్డి గోపాల్ రెడ్డి పరీక్ష పత్రాలను విడుదల చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. ప్రైవేటు పాఠశాల విభాగంలో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూరు కస్తూర్బా గాంధీ పాఠశాలతో పాటు గురుకుల పాఠశాల మోత్కూరు జిల్లా



స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో దత్తప్పగూడెం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జంగా చారి వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు ఏ వెంకటాచారి సరోజ మధుకర్ రాజు సారంగపాణి అనిత చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు అన్నారు.భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సమక్షంలో జిల్లా అధికారులు, సిబ్బంది అందరూ ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సార్వభౌమ ,సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నిర్మించుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయన్యాయాన్ని , భావము, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలతో కూడిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను, అంతస్తులోనూ, అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలోనూ వ్యక్తి గౌరవమును, దేశ సమగ్రతను, తప్పక తీసుకొచ్చే సౌభ్రాతృత్వాన్ని



పెంపొందించుటకు సత్యనిష్ఠ పూర్వకంగా తీర్మానించుకొని, రాజ్యాంగ పరిషత్ 1949వ సంవత్సరం నవంబర్ 26వ తేదీన ఆమోదించబడి, చట్టబద్ధం చేసుకుని మాకు మేము సమర్పించుకుంటు, అఖండతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ, ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ , వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**భువనగిరి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త**

:రాజ్యాంగం అంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు,శాసనాల రూపకల్పన మాత్రమే కాదని కోట్లాది పీడిత ప్రజల ఆశయాల ప్రతిబింబం, దేశ వ్యవస్థ నడవడికకే మూలం అని అన్నారు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రపంచ దేశాలే కీర్తించే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని వెయ్యేండ్ల ముందుచూపుతో అన్ని అంశాలను జోడించి మనకు అందించిన భారత రాజ్యాంగ నిర్మాత డా., బాబాసాహెబ్ అంబేద్కర్ కి, రాజ్యాంగ రచనలో తోడ్పాటును అందించిన మహనీయులకు సలాం చేస్తూ రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగం ప్రబోధించిన



సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సాంఘీక సమానత్వమే రాజ్యాంగం యొక్క ఆశయమని వాటిని నెరవేర్చడం, రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందించడం పాలకుల కర్తవ్యమని రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, మాజీ కౌన్సిలర్లు,, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణికుముదినితెలిపారు.బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు, సూచనలు జారీచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోఉన్నగ్రామపంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజిస్టర్లను, పోలింగ్ దశ, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టిపోల్ వెబ్ సైట్లోనవీకరించాలని తెలిపారు. టి పోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు మండల కేంద్రాలో ఉండాలని, ఓట్ల లెక్కింపు కొరకు స్ట్రాంగ్ రూంలను 3 రోజుల ముందుగా సిద్ధం చేసుకోని ఏర్పాట్లను పర్యవేక్షించుకోవాలని సూచించారు. నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారుల వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయకుండా సెక్షన్ 216 టిపిఆర్ చట్టం కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు.

ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటీ, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపథ్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలలో వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు.

ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ ఎలక్షన్ కమీషనర్ కు వివరిస్తూ మొదటి దశ ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పునవరణ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నామినేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలను నియమించడం జరిగిందని , మొదటి విడత నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు నోడల్ ఆఫీసర్ లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి వార్త

## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్

**రామన్నపేట, నవంబర్ 26 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు సృజన సమక్షంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అవగాహన, విద్యార్థులు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత గురించి అవగాహన ఉండాలని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకి ఏదైనా ఇబ్బందులు ఉంటే లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా లీగల్ సర్వీసెస్ దృష్టికి తీసుకువచ్చి, సమస్యలు పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

**రామన్నపేట, నవంబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుండాల నరసింహ కుమారుడైన కిరణ్ గౌడ్ వివాహ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ బుధవారం విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ సర్పంచ్ గుండాల నరసింహ, గుండాల యాదయ్య, కంబాలపల్లి ధనుంజయ, బత్తుల రమేష్, నరేందర్ ,రాహుల్ ,ఉపేందర్ ఉన్నారు

## రాజ్యాంగ దినోత్సవం

**నిడమనూరు ప్రభాతవార్త నవంబర్26**

నిడమనూరు మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో దేశ ప్రజలందరికీ, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వాలను తెలియజేస్తూ రాజ్యాంగ దినోత్సవం రూపొందించిన రోజును డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారుబాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప మహనీయుడని ఆయన ఆశయ సాధన కోసం రాజ్యాంగ నిర్మించారని కొనియాడారు. ఉపాధ్యాయులు సైదులు,విద్యార్థులు నాగుల్ మీరా శేఖర్, సలీం, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, సంధ్య, సైదా నాయక్, ఖలీల్, రాజశేఖర్, గిరి విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

**త్రిపురారం, నవంబర్ 26. ప్రభాతవార్త:.**

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన నవంబర్ 26 సందర్భంగా మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన క్విజ్ పోటీలను నిర్వహించి వాటిల్లో ప్రథమ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యక దేశమైన భారతదేశంలో రాజ్యాంగం అమలు తీరు స్వేచ్ఛ,లౌకిక తత్వం, సమానత్వం సామాజిక న్యాయం మూల స్తంభాలుగా వరద విల్లు తున్న భారత ప్రజాస్వామిక స్వేచ్ఛ పలువురికి ఆదర్శనీయ మన్నారు. భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ నాయక్, జీకే శ్రీవాణి, శ్రీకాంత్ తదితరులున్నారు.

## బ్రూణ హత్యలు శిశు విక్రయాలు కట్టడి చెయ్యాలి

మిర్యాలగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త

మిర్యాలగూడ పరిధిలో బ్రూణ హత్యలు, శిశు విక్రయాలు కట్టడి చెయాలని డీ డబ్ల్యూ ఓ క్రిష్ణ వేణి అన్నారు. బుధవారం మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ మమత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించాల్సిన నెల వారి కార్యక్రమాలతో పాటు శుభ్రత, క్వాలిటీ ఫుడ్, సమయపాలన, ప్రీ స్కూల్ బోధనలు అన్ని కేంద్రాల్లో సమర్థవంతంగా చేపట్టాలన్నారు. పోషన్ ట్రాకర్ యాప్ లో లబ్ధిదారుల వివరాలు సరిచేయాలన్నారు. ఎస్సై సైది రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ వారి పరిధిలో బ్రూణ హత్యలు, శిశు విక్రయాలు,బాల్యవివాహాలు జరగకుండా



జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చట్టపరమైన దత్తత కోసం మిషన్ వాత్సల్య వెబ్సైట్ గురించి అవగహన కల్పించాలని అదిశగా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలోసూపర్వైజర్లు నజీమా బేగం, రాధిక,వాణి, లీలాకుమారి,నిహారిక,హేమా దేవి, నాగమణి పాల్గొన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

మిర్యాలగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త

బీసీలకు రిజర్వేషన్ల తగ్గింపు తీరును నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు బుధవారం మిర్యాలగూడ పట్టణంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ లు మాట్లాడారు. బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలను నిర్వహిస్తామని చెప్పి ప్రస్తుతం ప్రకటించిన బీసీల రిజర్వేషన్లను తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను అణచివేసే కుట్రలను తిప్పి కొడతామన్నారు. బీసీల రిజర్వేషన్ల అంశాన్ని



ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కా నాగేశ్వరరావు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు కుర్రపిడిత సురేష్, ఉపేందర్, వెంకటేష్, వినోద్, మనీ ,సతీష్ ఉన్నారు.

## శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలి



సూర్యాపేట టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త:

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి.డి.ఎస్.యు) సూర్యాపేట జిల్లా 23వ మహాసభ సందర్భంగా జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డు నుండి చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం బిగిపిడికి జెండాను జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి జెండాను ఎగరవేసి అనంతరం ప్రతినిధుల సభలో అమరవీరుల సంతాప తీర్మానాన్ని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపోయిన కిరణ్ కుమార్ ప్రవేశపెట్టాడు. చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అధ్యక్షత వహించగాఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే రంగారెడ్డి,పి.డి.ఎస్.యూ జాతీయ నాయకుడు పి.మహేష్,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, పి.డి.ఎస్.యూ పూర్వ అధ్యక్షులు గంట నాగయ్య మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం అని కొనియాడారు ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పి.డి.ఎస్.యూ లాంటి విప్లవ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు గత 50 సంవత్సరాలుగా దేశంలోని పీడత,తడిత ప్రజల విద్యార్థుల భవిష్యతే ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యా బలోపేతం కావాలని,శాస్త్రీయ విద్యా సాధనకై, అందరికీ సమానమైన విద్యాను అంధించాలని అలుపెరుగని పోరు నిర్వహించిందని. ఈ క్రమంలో పోలీసు నిర్బంధాలను తప్పుడు కేసులను,మత ఉన్మాదుల దాడులను ఎదిరించి తెలుగు నేలపై సువర్ణ అక్షరాలతో చరిత్రను సృష్టించిందని అన్నారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద విద్యార్థుల గొంతుగా నిలిచింది ఈ క్రమంలో ప్రభుత్వ నిర్బంధంలో అనేకమంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలను ఈ సమాజం కోసం అర్పించారు వారిలో జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చేరాలు, రంగవల్లి,వీరన్న,యానాల మల్లారెడ్డి వీరందరూ శాస్త్రీయ విద్యాసాధనకై, సమాజంలో అందరికీ సమానమైన విద్య,అసమానతలు లేనటువంటి సమ సమాజ స్థాపన కోసం తమ జీవితాలను త్యాగం చేశారు వారి ఆశయ సాధనలో విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు.అనంతరం జిల్లా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని,పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని, సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని, విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని పలు తీర్మానాలను సభ ఆమోదించింది. ఉద్యమాన్ని సమీక్షి ంచుకొని భవిష్యత్ కార్యాచరణ తీసుకొని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బలమైన విద్యార్థి ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి భరత్, జిల్లా నాయకులు రాకేష్,సాయి,వినయ్,నవీన్,పవన్, శ్రీధర్ అఖిల్, రాము, లెనిన్ , విక్రమ్ వివిధ మండలాల విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు.

## గీతన్నల రణభేరి బహిరంగ సభనుజయప్రదం చేయండి.

సూర్యాపేట టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త:

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా నవంబర్ 28న సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేలాదిమంది కల్లుగీత కార్మికులతో గీతన్నల రణభేరి బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు గీత కార్మికులందరూ వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎలుగురి గోవిందు,మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 28వ తేదీన కొత్త బస్టాండ్ భాగ్యలక్ష్మి ౖ రైస్ మిల్ నుండి మహా ప్రదర్శన నిర్వహించి అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ, ప్రధాన వక్తగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. నవంబర్29,30 తేదీలలో అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 1000 మంది కల్లుగీత కార్మిక సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు హాజరవుతారని చెప్పారు. ఈ రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలోని గీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం అన్నారు.ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉయ్యాల నగేష్, బత్తుల జనార్ధన్, గునగంటి కృష్ణ , జెర్రిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, పులుసు సత్యం తదితరులు పాల్గొన్నారు.






## రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

మిర్యాలగూడ, నవంబర్ 26. ప్రభాతవార్త:.

ప్రజాస్వామిక భారతదేశానికి ఆయూవు పట్టాయి న భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ఉమ్మడి నల్గొండ జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం రాజ్యాంగ అమలు దినోత్సవ సందర్భంగా పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల రాజ్యాధికారమే రాజ్యాంగ లక్ష ్యమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రవచించిన విధంగా విగ్రహాలలో కాను విద్యలోనే నేనున్నానంటూ అందరూ విద్యతోనే మానసిక వికాసానికి దోహ దపడాలన్నారు. విద్యతో సమసమాజ స్థాపనకు కృషి చేయడంతో పాటు రాజ్యాంగ పదాలు అందరికీ వర్తించేలా అందరికీ విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, నాయకులు బెజ్జం సాయి, సామా కరుణాకర్,నగేష్ తదితరులు న్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కు ఏర్పాట్లు

తుంగతుర్తి . నవంబర్ ప్రభాతవార్త

నుంచి జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్లకు ఏర్పాట్లు చేసినట్టు ఎంపీడీవో శేషు కుమారు తెలిపారు . బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉన్నాయని వాటికి నామినేషన్లు వేయడానికి ఎనిమిది క్లస్టర్లుగా విభజించినట్లు తెలిపారు. వెలుగు పల్లి కస్టర్లు లో సింగారం తండ, కాశి తండ, వెలుగు పల్లి ,కేశవపురం గ్రామాలు వెలుగు పల్లిలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నామినేషన్లు వేయాలని సూచించారు. తుంగతుర్తి క్లస్టర్లో తుంగతుర్తి , గానుగ బండ, తూర్పు గూడెం గ్రామాలు తుంగతుర్తి గ్రామపంచాయతీ భవనంలో, గొట్టిపర్తి క్లస్టర్లో గొట్టిపర్తి, భాపన్ బాయి తండ, రావులపల్లి ఎక్స్ రోడ్డు తండ, గొట్టిపర్తి గ్రామపంచాయతీ భవనంలో, వెంపటి క్లస్టర్లో వెంపటి, దేవుని గుట్ట తండ, రామన్నగూడెం తండ, వెంపటి గ్రామపంచాయతీ భవనంలో, అన్నారం క్లస్టర్ లో అన్నారం, సంగెం, గుడి తండ గ్రామాలు అన్నారం గ్రామపంచాయతీ భవనం లో , బండ రామారం క్లస్టర్లో బండ రామారం ,సూర్య తండ, మంచ్య తండ, బండ రామారం గ్రామపంచాయతీలో, కొత్తగూడెం క్లస్టర్ లో కొత్తగూడెం ,కరివిరాల గ్రామాలు కొత్తగూడెం గ్రామపంచాయతీ భవనంలో, మానాపురం క్లస్టర్లో మానాపురం, యేనేకుంట తండ, రావులపల్లి గ్రామాలు మానాపురం గ్రామపంచాయతీ భవనంలో నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మనది

తుంగతుర్తి. నవంబర్ 26. ప్రభాత వార్తా



జ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా అన్నారు బుధవారం తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టులో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద మహోన్నత రాజ్యాంగం మనదేనని, దీన్ని రూపొందించిన భారత రాజ్యాంగ నిర్మాతల కృషిని దేశ ప్రజలు స్మరించుకుంటారని అన్నారు. సమానత్వంతో కూడిన సమర్థవంత ప్రజాస్వామిక పాలనతోనే దేశరాజ్యాంగం ఆశించిన లక్ష ్యం సిద్ధిస్తుందన్నారు. విభిన్న సామాజిక సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు, ఆచారాలతో భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉండటమే భారతదేశ ప్రధాన లక్షణమన్నారు. రాష్ట్రాల సమాఖ్యగా వర్ధిల్లుతున్న దని ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

# పూజలు చేస్తున్న దృశ్యం ఘనంగా సుబ్రమణ్య షష్టి అభిషేకములు

**మేళ్ళచెర్వు నవంబర్ 26 ప్రభాత వార్త**



స్తానిక శ్రీగణపతిస్వామి ఆలయంలో ప్రియానగర్ శ్రీవిజయ గణపతి ఆలయంలో బుధవారం శ్రీ సుబ్రమణ్య షష్టి సందర్భంగా అభిషేకములు, అర్చనలు, మంగళహారతులు, గోమాతకు పూజలు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు ఘనంగా జరిగాయి. కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులంతా కోటీశ్వరులు కావాలి

**మేళ్ళచెరువునవంబర్ 26ప్రభాతవార్త:**

స్థానిక సంఘబంధంకార్యాలయములో బుధవారం జరిగిన సమావేశంలో ఎ.పి.యం. బొల్లెం పంగు సుధాకర్ మాట్లాడుతూ సమభావన మహిళాసంఘాల సభ్యులంతా ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను సక్రమంగా ఉపయోగించుకొని ప్రతిఒక్కరూ కోటీశ్వరులు కావాలనేదే ప్రభుత్వ ప్రధాన ఆశయం అని అన్నారు. మండలములోని 563 సంఘాలకు ఒక కోటి నలబై ఏడు లక్షల తొంబై వేల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసామని దీనిద్వారా 5630 మంది సభ్యులకు లబ్దిచేకూరుందని అన్నారు. ఇంకా 47 సంఘాల రుణాలు రెగ్యులర్గా చెల్లించకపోవటం వలన ఈ 47 సంఘాలకు వడ్డీలేని రుణాలు అందలేదని అన్నారు. మండలములోని అన్ని సంఘాల సభ్యులు అన్ని విధాలుగా ఆర్థికముగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సమావేశంలో సమభావన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# టెట్ నుండి సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలి

**నేరేడుచర్లనవంబర్ 26 ప్రభాతవార్త**

టెట్ నుండిసీనియర్ఉపాధ్యాయులను మినహాయించాలనియూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ప్రధానమంత్రికి మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని సమర్పించిన మాట్లాడుతూ 2382010 కంటే ముందు నియమించబడిన ఉపాధ్యాయులకు టెట్ తప్పని సరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నుండి పార్లమెంట్ లో విద్యాహక్కు చట్టం సెక్షన్ 23ను సవరించడం ద్వారా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మినహాయించాలని కోరారు. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపులో భాగంగా దేశ వ్యాప్తంగ ప్రధాని నరేంద్ర మోడీకి వినతి పత్రాలు పంపినట్లు పేర్కొన్నారు.ఉ కార్యక్రమంలో నాయకులు టీఎస్ యుటిఎఫ్ నాయకులు ఆర్. శ్రీనయ్య, అక్కయ్య బాబు, నాగేశ్వరరావు, జి. వెంకటరెడ్డి, రవీందర్, వెంకటేశ్వరావు, చెన్న బోయిన కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగం అత్యున్నతమైనది

**హుజూర్ నగర్ క్రైమ్ , నవంబర్ 26 , ప్రభాతవార్త :**

ప్రపంచ దేశాలలోని అన్ని రాజ్యాంగాలలో కెల్లా భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ చట్టానికి లోబడి శాంతియుతంగా సామరస్యపూర్వకంగా తమ జీవనాన్ని కొనసాగించాలని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు సూచించారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో వారు కక్షి దారులను ఉద్దేశించి మాట్లాడారు. భిన్నత్వంలో ఏకత్వం, ఉమ్మడి పౌరసత్వం, సార్వభౌమాధికార, గణతంత్ర, లౌకిక, సామ్యవాదం లాంటి అత్యున్నత మైన లక్షణాలు భారత రాజ్యాంగంలో రూపొందించబడ్డాయన్నారు. కానీ కొన్ని పరిస్థితుల మూలంగా రాజ్యాంగాన్ని అమలు చేయడంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నదని వారు పేర్కొన్నారు. న్యాయవాదులు చనగాని యాదగిరి, కాల్వ శ్రీనివాసరావు, షేక్ సైదా హుస్సేన్, భూక్య నాగేశ్వరరావు, కీతా వెంకటేశ్వర్లు, బానోతు శంకర నాయక్, జక్కుల వీరయ్య, మీసాల అంజయ్య, నాగరాజు నాయక్, బుడిగ నరేష్, నారాయణరెడ్డి, తదితర జూనియర్, సీనియర్ న్యాయవాదులు, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**మేళ్ళచెరువునవంబర్26 ప్రభాతవార్త**

మండలములోని16గ్రామపంచాయితీల వార్డులకు రిజర్వేషన్లను ఖరారు చేసామని బుధవారం అధికారులు తెలిపారు. మేళ్ళచెర్వు 1వ వార్డు జనరల్, 2 జనరల్, 3 జనరల్ మహిళ, 4 బి.సి. మహిళ, 5 జనరల్ మహిళ, 6 జనరల్, 7 బి.సి. జనరల్, 8 బి.సి. మహిళ, 9 బి.సి. జనరల్, 10 బి.సి. జనరల్, 11 యస్.సి. మహిళ, 12 బి.సి. మహిళ, 13 జనరల్ మహిళ, 14 యస్.సి. జనరల్, 15 జనరల్ మహిళ, 16 జనరల్. వెంకట్రామాపురం 1వ వార్డు యస్.సి. జనరల్, 2 జనరల్, 3 జనరల్, 4 బి.సి. జనరల్, 5 బి.సి. మహిళ, 6 జనరల్ మహిళ, 7 బి.సి. జనరల్, 8 జనరల్ మహిళ. యర్రగట్టుతండ 1వ వార్డు యస్.టి. మహిళ, 2 యస్.టి. మహిళ, 3 జనరల్ మహిళ, 4 యస్.టి. జనరల్, 5 జనరల్, 6 జనరల్ మహిళ, 7 జనరల్, 8 యస్.టి. జనరల్. వేపలమాధారం 1వ వార్డు జనరల్, 2 జనరల్, 3 బి.సి. మహిళ, 4 జనరల్, 5 బి.సి. జనరల్, 6 యస్.సి. జనరల్, 7 బి.సి. జనరల్, 8 బి.సి. మహిళ, 9 జనరల్ మహిళ, 10 జనరల్ మహిళ. వెల్లటూరు 1వ వార్డు జనరల్, 2 జనరల్, 3 జనరల్, 4 బి.సి. మహిళ, 5 జనరల్ మహిళ, 6 జనరల్ మహిళ, 7 బి.సి. జనరల్, 8 యస్.సి. మహిళ, 9 యస్.సి. జనరల్, 10 బి.సి.జనరల్. హేమ్లాతండ 1వ వార్డు యస్.టి. జనరల్, 2 జనరల్ మహిళ, 3 యస్.టి. జనరల్, 4 జనరల్, 5 జనరల్, 6 జనరల్ మహిళ, 7 యస్.టి. మహిళ, 8. యస్.టి. జనరల్, 9 యస్.టి. మహిళ, 10 జనరల్. జగ్గుతండ 1వ వార్డు జనరల్ మహిళ, 2 యస్.టి. మహిళ, 3 యస్.టి. జనరల్, 4 యస్.టి. మహిళ, 5 యస్.టి. జనరల్, 6 జనరల్, 7 జనరల్ మహిళ, 8 జనరల్. కప్పలకుంటతండ 1వ వార్డు జనరల్ మహిళ, 2 జనరల్ మహిళ, 3 యస్.టి. జనరల్, 4 జనరల్, 5 యస్.టి. మహిళ, 6 యస్.టి. జనరల్, 7 యస్.టి. జనరల్, 8 జనరల్, 9 జనరల్, 10 యస్.టి. మహిళ. దుబ్బతండ 1వ వార్డు యస్.టి. జనరల్, 2 యస్.టి. మహిళ, 3 యస్.టి. మహిళ, 4 యస్.టి. జనరల్. కందిబండ 1వ వార్డు జనరల్ మహిళ, 2 బి.సి. మహిళ, 3 యస్.సి. జనరల్, 4 యస్.టి. జనరల్, 5 యస్.సి. మహిళ, 6 జనరల్, 7 జనరల్ మహిళ, 8 జనరల్, 9 యస్.సి. జనరల్, 10 బి.సి. జనరల్, 11 జనరల్, 12 జనరల్ మహిళ. నల్లబండగూడెం 1వ వార్డు జనరల్, 2 జనరల్ మహిళ, 3 బి.సి. మహిళ, 4 జనరల్, 5 బి.సి. జనరల్, 6 యస్.సి. జనరల్, 7 జనరల్ మహిళ, 8 యస్.సి. మహిళ. మంగళికుంటతండ 1వ వార్డు జనరల్ మహిళ, 2 జనరల్, 3 యస్.టి. మహిళ, 4 జనరల్, 5 యస్.టి. జనరల్, 6 యస్.టి. జనరల్. రేవూరు 1వ వార్డు జనరల్ మహిళ, 2 బి.సి. జనరల్, 3 జనరల్, 4 జనరల్ మహిళ, 5 జనరల్, 6 జనరల్, 7 జనరల్ మహిళ, 8 బి.సి. జనరల్, 9 బి.సి. మహిళ, 10 బి.సి. జనరల్, 11 బి.సి. మహిళ, 12 యస్.సి. జనరల్. రామాపురం 1వ వార్డు జనరల్ మహిళ, 2 జనరల్ మహిళ, 3 జనరల్, 4 జనరల్ మహిళ, 5 బి.సి. మహిళ, 6 యస్.సి. జనరల్ 7 జనరల్, 8 యస్.సి. జనరల్, 9 బి.సి. జనరల్, 10 బి.సి. జనరల్, 11 జనరల్, 12 జనరల్, 13 బి.సి. మహిళ, 14 యస్.సి. మహిళ. యతిరాజాపురంతండ 1వ వార్డు జనరల్ మహిళ, 2 జనరల్ మహిళ, 3 యస్.టి. మహిళ, 4 యస్.టి. జనరల్, 5 జనరల్, 6 యస్.టి. మహిళ, 7 జనరల్, 8 యస్.టి. జనరల్. రామాంజనేయతండ 1వ వార్డు యస్.టి. మహిళ, 2 యస్.టి. జనరల్, 3 యస్.టి. మహిళ, 4 యస్.టి. జనరల్, 5 యస్.టి. జనరల్, 6 యస్.టి. మహిళ, 7 యస్.టి. జనరల్, 8 యస్.టి. మహిళ మండలములోని అన్ని గ్రామపంచాయితీల 152 వార్డుల స్థానాలకు రిజర్వేషన్లను ఖరారుచేసామని అధికారులు వివరించారు.

# రాజ్యాంగ లక్ష్యం ఔన్నత్యం తెలుసుకోవాలి

**హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త :**



దేశంలో విద్యార్థులు పౌరులందరూ భారత రాజ్యాంగం ఔన్నత్యం లక్ష్యం తెలుసుకొని నడుచుకోవా లని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.కె రెహనా అన్నా రు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని ముస్లిం మైనార్టీ బాలికల పాఠశా లలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పిం చి అనంతరం ఆమె మాట్లాడు తూ దేశంలోని ప్రజలందరికీ సామాజిక రాజకీయ ఆర్థిక న్యాయం కల్పించేందుకు రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఫలితం గా భారత రాజ్యాంగం రూపొం దించబడిందన్నారు. ప్రపంచ రాజ్యాంగంలో కెల్లా అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ అన్నారు. విద్యార్థినులచే ఈ సందర్భం గా మాక్ పార్లమెం ట్ నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయినిలు శైలజ నస్రిన్,షబానా,జయ, నాగ జ్యోతి, సునీత పావని, రవళి నుస్రత్, ఉషాలక్షి ్మ, వసంత భవా ని, దివ్య, స్వప్న నసీమా, నజీ మా తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**నేరేడుచర్ల నవంబర్ 26 ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నేరడుచర్లలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు, స్థానిక టెస్లా స్కూల్ లో, పీఎం శ్రీజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు ,ఆయా కార్యక్రమాల లో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ ఎస్సీ



ఎస్టీ మైనారిటీ జే ఏ సి జిల్లా అధ్యక్షుడు రాపోలు నవీన్ కుమార్ అధ్యక్షుడు అవిరేండ్ల నాగేందర్ , బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, సామాజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున బత్తిని శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్ ఎస్కె నాగుల్మీర తమ్మిశెట్టి రాజేష్ టెస్లా స్కూల్ ప్రిన్సిపల్ దాసరి సతీష్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్ చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ మద్దిమడుగు సైదులు , అధ్యాపకులు ప్రణతి, కె ఎల్ ఎన్ రావు, శ్రీనివాసులు,వెంకన్న, నరసింహ చారి,గణేష్, ప్రసాదు, వీరు నాయక్, వెన్నెల సిబ్బంది అన్వేష్, సుశాంత్,దుర్గయ్య,జాన్ ఆఫ్ ఖాన్, శ్రీనివాస్, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు ఎం సైదులు జానకి రాములు శౌరి వెంకటేశ్వరరావు భానుమతి నాగమణి ఎన్ వెంకటేశ్వర్లు కొణ్నత వెంకట్రెడ్డి వై జానయ్య బికోజి బాలు కట్ట శ్రీనివాస్ రెడ్డి లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలకు వరుణ్ ఎంపిక

**నేరేడుచర్ల నవంబర్ 26 ప్రభాతవార్త**



జాతీయస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు నేరేడుచర్లకు చెందిన వరాల వరుణ్ ఎంపికయ్యారు. హైదరాబాదులో జరిగిన క్యాంపస్ సెలక్షన్ లో ఆయనను ఎంపికచేశారు,ఈ నెల 27 నుండి 30 వరకు హర్యానా లో జరగనున్న 35వ సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో తెలంగాణా రాష్ట్ర జట్టు తరుపున వరుణ్ ప్రతినిద్యం వహించనున్నారు. జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ పోటీలకు ఎంపికైన వరుణ్ ను మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, కార్యదర్శి సైదులు అభినందిస్తూ, సహకరించి ప్రోత్సహించి అవకాశం కల్పించిన సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి , నామా నరసింహా రావుల కు కృతజ్ఞతలు తెలిపారు

## పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీ నిర్వహించిన ఏసీపి

**తుర్కపల్లి ,నవంబర్ 26 ప్రభాతవార్త**




తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను స్టేషన్ బుధవారం వార్షిక తనిఖీలు భాగంగా ఏసీపి శ్రీనివాస్ నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా కేసు ఫైల్స్ ,రికార్డులను, పోలీసు వాహనాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తక్యుద్దీన్, పోలీసులు పాల్గొన్నారు

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు


**ఆలేరు, నవంబర్ 26, ప్రభాతవార్త**




తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ వ్యవస్థలో భాగంగా జరుగుతున్న గ్రామపంచాయతీ 2వ సాధారణ ఎన్నికల కోసం ఆలేరు మండలంలో మొత్తం 16 గ్రామపంచాయతీలకు రిటర్నింగ్ అధికారులు నాలుగు భాగాలుగా నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు.నామినేషన్ స్వీకరణ కేంద్రాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కొలనుపాక గ్రామ పంచాయతీ కేంద్రం: కొలనుపాక,రాఘవాపురం,భైరమనగర్ కొల్లూరు గ్రామ పంచాయతీ కేంద్రం, కొల్లూరు, మందనపల్లి, సాయిగూడెం, శర్బనాపురం, శారజీపేట గ్రామపంచాయతీ కేంద్రం,శారజీపేట, గొలనుకొండ, టంగుటూరు, తూర్పుగూడెం,గుండ్లగూడెం గ్రామపంచాయతీ కేంద్రం, గుండ్లగూడెం, పటేలు గూడెం,శ్రీనివాసపురం,కందిగడ్డ తండా,మంతపురి, గ్రామస్థు లకు సౌకర్యంగా ఉండేలా నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లపై మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

: బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్



**రాజాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త** : రిజర్వేషన్ల విషయంలో బీసీలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ విమర్శించారు. బుధవారం రాజపేట మీనాక్షి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి మోసం చేయగా భారతీయ జనతా పార్టీ తరఫున 42 శాతం కచ్చితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి గ్రామపంచాయతిలకు వచ్చే నిధుల్లో 80 నిధులు కేంద్ర ప్రభుత్వం నుండే వస్తాయని ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి తెలియజేసి ఓట్లు అడగాలని, గత 12 సంవత్సరాల నుండి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఏమాత్రం నిధులు కేటాయించలేదని గుర్తించి భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని భవిష్యత్తు తెలంగాణలో డబ్బులు ఇంజన్ సర్కార్ భారతీయ జనతా పార్టీ దే అని జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, మాజీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు బుల్లెట్ మాధురి, మాజి ఉపసర్పంచ్లు బింగి శ్రీనివాస్, బూర్గు శేకర్ రెడ్డి సీనియర్ నాయకులు శీలం పాపిరెడ్డి, కుమ్మరి లక్ష్మణ్, గాండ్ల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శులు ఎర్రగోకుల వినోద్, మెండు భగవాన్ రెడ్డి, బొంగొని నరయ్య, దాచేపల్లి శ్రీనివాస్,దైతల శివ గౌడ్, కొత్తపల్లి ప్రసాద్, కకల్లా నవీన్ సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఆదర్శ యువజన మండలి ఆధ్వర్యంలో కబడ్డీ సెలెక్షన్స్.

**యాదగిరిగుట్ట,నవంబర్ 26,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట లో ఆదర్శ యువజన మండలి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి బాలికలు జూనియర్, సీనియర్ కు కబడ్డీ సెలెక్షన్స్ నిర్వహించడం జరిగింది. సెలెక్షన్ అయిన క్రీడాకారులు డిసెంబర్ లో జరిగే జూనియర్ , సీనియర్ బాలికల కబడ్డీ, రాష్ట్ర స్థాయి క్రీడలలో యాదాద్రి భువనగిరి జిల్లా తరుపున పాల్గొంటారు.ఈకార్యక్రమంలో అతిధి డి వై ఎస్ ఓ ధనుంజయి,హై స్కూల్ హెడ్ మాస్టర్ మల్లికార్జున్ , జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు పూల నాగయ్య,కోశాధికారి గంధమల్ల కుమార్, పి ఈ టి లు విజయ్,సురేందర్,చంద్రకుమార్,మనోహర్,రాము,శేఖర్,ఆదర్శ యువ జన మండలి కార్యవర్గం, అధ్యక్షులు కటకం శ్రీనివాస్, కన్వీనర్ ఇరిటెపు శ్రీనివాస్, పాండు, కుమార్, సురేష్, భాస్కర్, యాదగిరి, బాల సిద్ధులు, సైదులు, బోలు,మహేందర్,రాజు,ప్రవీణ్, మల్లేష్, అశోక్,బాబు, సభ్యులు, యువకులు,గ్రామప్రజలు తదితరులు హాజరు అయ్యారు.

## నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి



**తుర్కపల్లి, నవంబర్ 26 ప్రభాతవా ర్త**

ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సజావుగా ఎటువంటి పొరపాట్లు నిర్వహించాలని జెడ్పీ సీఈవో శోభారాణి అన్నారు .బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనేటి నుండి జరగబోవు రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణలో భాగంగా స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఎలక్షన్ మెటీరియల్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, టీ ఓ టి లు అశోక్, నాగిరెడ్డి పాల్గొన్నారు

## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో చెకుముకి సంబరాలు

**రాజాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త :**

రాజాపేట ..మండల స్థాయి చెకుముకి సంబరాలు పీఎం శ్రీ రాజాపేట ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మొదటి స్థానంలో, చల్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో, గెలుపొందారు. విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజపేట ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు, టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు రాపోలు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి జూల మహేందర్, మండలంలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను నిర్మూలించడం కోసం జన విజ్ఞాన వేదిక విశేషంగా కృషి చేస్తుందని కొనియాడారు.

## ఏకగ్రీవంగా ఎన్నుకుంటే 40 లక్షలు ఇస్తా.

**రాజాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త :**

సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామానికి 40 లక్షల రూపాయలు బహుమతిగా అందజేస్తానని రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన బాల్ద యాదగిరి అన్నారు. తనకు నలుగురు సంతానం కాగా ప్రస్తుత నిబంధనలు తనకు అనుకూలంగా ఉన్న కారణంగా ఈ విన్నపం చేసుకుంటున్నట్లు అన్ని పార్టీల నాయకులు గ్రామ పెద్దలు తన విన్నపాన్ని స్వీకరించి ఏకగ్రీవం చేయాలని కోరుకుంటున్నట్లు యాదగిరి చెప్పారు.




## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా.,బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు

**యాదగిరిగుట్ట, నవంబర్ 26,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పట్టణంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎమ్ ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో మహనీయ డా., బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ ఎం ఎస్ పి జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన పవిత్ర గ్రంథం మన రాజ్యాంగం అని దేశ సమగ్రతను రక్షిస్తూ 26 నవంబర్ 1949, మన దేశ రాజ్యాంగం ఆమోదించబడిన రోజు ,అని మన రాజ్యాంగం మనకు ప్రాథమిక హక్కులు, విధులు, భావ ప్రకటన స్వేచ్ఛ, సమానత్వం వంటి ఎన్నో వరాలను ప్రసాదించింది. దేశాన్ని ఒకే తాటిపై ఐక్యంగా నడిపించే దారిని చూపే దిక్సూచి అయిన. మన రాజ్యాంగానికి కట్టుబడి ఉండి, దేశ ప్రయోజనాలను పరిరక్షించుకుందాం. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ... బాధ్యతగల పౌరులుగా జీవిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంఆర్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, జిల్లా కార్యదర్శి బూడిద జానీ, మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మి నారాయణ, తీది నాయకులు, మాజీ వార్డ్ సభ్యులు దండ్ల వెంకటయ్య, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు బూడిద సింహాద్రి, వడ్డెర సంగం మండల అధ్యక్షులు శివరాత్రి స్వామి, వడ్డెర సంగం పట్టణ అధ్యక్షులు అలకుంట్ల శ్రీను, సీనియర్ నాయకులు కొమ్మరాజుల నరసింహ, శివరాత్రి మహేష్, యాదగిరి, శివరాత్రి దుర్గయ్య, ఓర్స్ నరసింహ, పాల్గొన్నారు.

## ర్యాంపులో భాగంగా ఏం ఎస్ ఎం ఈ పాలసీ పై అవగాహన సదస్సు

**మోటకొండూర్, నవంబర్ 26, ప్రభాతవార్త:**



మండల కేంద్రం లో జిల్లా పరిశ్రమల కేంద్రం ,ర్యాంపు లో భాగంగా జిల్లా ఈ డీ సీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ఏం ఎస్ ఏం ఈ పాలసీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు , కొత్తగా పరిశ్రమలు ప్రారంభించుకొనే వారికి అదే విధంగా ఉన్న పరిశ్రమలు లేదా బిజినెస్ ను ఈ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి పాలసీలు దానికి సంబంధించిన వివరాలు ఐ ఎల్ ఓ ట్రైనర్ హేమాద్రి వివరించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ రామకృష్ణ బ్యాంకులు ఏ రకం గా లోన్స్ మంజూరి చేస్తాయి ఏ రకంగా ఉపయోగించుకోవాలి బ్యాంకర్స్ యొక్క షరతు లు వివిధ అంశాలను కూలంకషంగా వివరిం చారు..ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాం క్ ఆఫీసర్ వంశీ ,తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్,జిల్లా మహి ళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, ఈ డీ సీ అసిస్టెంట్ మేనేజర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ వద్దు రోడే ముద్దు

## ఫ్లైఓవర్ నిర్మాణంతో వ్యాపారాలు నష్టం వస్తుంది
## ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీ

**తిరుమలగిరి నవంబర్ 26 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ చౌరస్తాలో ఎక్స్ రోడ్ సమీపాన నిర్మాణం చేద్దామనుకున్న ఫైబర్ ను వెంటనే ఉపసభవించుకొని రోడ్డును నిర్మించాలని వ్యాపారులు మరియు ఇంటి యజమానులు పాపుతున్నారు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి మున్సిపాలిటీ బ్రిడ్జి నిర్మాణంతో అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని అధికారులు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని రోడ్డును నిర్మించాలని పలువురు వ్యాపారులు చెప్తున్నారు ఇదే కాకుండా దాదాపుగా 2000 నుంచి 5 వేల మంది వ్యాపారం చేసుకుంటున్న వారు వీధిన పడే అవకాశం ఉంటుందని ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్న తరుణంలో రోడ్డు వేసే కాంట్రాక్టర్లు మాకు సహకరించాలని వ్యాపారులు వ్యాపారస్తులు ఇంటి యజమానులు కోరుతున్నారు రోడ్డు వెడల్పు చేయడానికి వెనకకి జరిగి ఇండ్ల నిర్మాణం చేసుకుంటామని వారు అంటున్నారు నేషనల్ హైవే అథారిటీస్ వారు పలుమార్లు వచ్చి పరిశీలన చేసి ఇంటిని వెనుకకు జరిగి నిర్మాణం చేసుకున్నట్లయితే జంక్షన్ పెద్దగా చేసి రోడ్డు మార్గాన ఏర్పాటు చేస్తామని గతంలో అధికారులు చెప్పినప్పటికీ నేటి వరకు దానికి ఏమాత్రం దిశా దశ నిర్ధారణ ఇప్పటివరకు లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు రోడ్డు వెడల్పు చేసి రోడ్డు మార్గాన వెళ్లేటట్టు రోడ్డు చేయగలరని ఫ్లైఓవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేయగలరని. పలువురు వ్యాపారులు చెప్పున్నారు.





### గజ్జల శేఖర్ ఎక్స్ రోడ్ ఇంటి యజమాని

తిరుమలగిరి ఎక్స్ రోడ్ సమీపాన నిర్మాణం చేయనున్న ఫ్లై ఓవర్ వ నస ం ల ం జరగకుండా నిలిపివేసి రోడ్డు వెడల్పు చేసి రోడ్డు చేయగలరని అధికారులను కోరుతున్నారు ఇంటి స్థలాలు వెనుకకు జరిగి నిర్మించుకోవడానికి మేము రోడ్డు కాంట్రాక్టర్లకు సహకరిస్తామని ఆయన అన్నారు.

### గుండ భాస్కర్ ఇంటి యజమాని వ్యాపారస్తుడు

తిరుమలగిరి మండల కేంద్రంలో ఫ్లైఓవర్ పనులు నిలిపి వేసి రోడ్డు పనులు నిర్మాణం చేయాలని ఆయన అన్నారు గతంలో పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి మున్సిపాలిటీకి సహకరించాలని వారు కోరారు ఇంటి నిర్మాణం వెనుకకు జరిగి పనులు చేసుకుని రోడ్డుకు పనులకు సహకరిస్తామని ఆయన తెలిపారు.

### చిరు వ్యాపారులు

ఇప్పుడిప్పుడే తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని ఇలాంటి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మాణం చేసినట్లయితే మాలాంటి చిరు వ్యాపారులకు వ్యాపారాలు జరగక నష్టపోయి వీధిన పడే పరిస్థితి ఎదురవుతుందని అధికారులు స్పందించి ఫ్లైఓవర్ నిర్మాణం ఆపి రోడ్డును పనులు పూర్తిచేయాలని వారు కోరారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి.

**. నూతనకల్. . నవంబర్ 26 ప్రభాత వార్త.**

ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ కోరారు. బుధవారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన మిర్యాల, చిల్పకుంట్ల గ్రామాలతో పాటు నూతనకల్,తాళ్లసింగారం గ్రామాలలోని పోలింగ్ బూతులను పరిశీలించి గ్రామాలలోని పరిస్థితులను పర్యవేక్షి ంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలని పేర్కొన్నారు.ఎన్నికల నియమావళి పట్ల,పౌరుల బాధ్యత పట్ల అవగాహన కల్పించారు.ఎన్నికలవేళ అల్లరి సృష్టిస్తే చర్యలు తప్పవని



హెచ్చరించారు.సమస్యాత్మక ప్రాంతాలపైన పోలీస్ నిఘా తప్పనిసరిగా ఉంటుందని,ప్రజల భద్రత,రక్షణకు పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని, ఎలాంటి సమస్యలు ఉన్న ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.వారి వెంట స్థానిక ఎస్సై నాగరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**నూతనకల్.. నవంబర్ 26 ప్రభాత వార్త..**

నూతనకల్ క్లస్టర్ పరిధిలోని ఎఫ్ పి సి, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బుషిగంపల జానయ్య బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలోని రైతులతో మాట్లాడారు.ఇప్పటివరకు ప్రతి సెంటర్ నుండి 15 నుంచి 25 లారీల నాణ్యమైన సన్నరకం, దొడ్డు రకం లారీ లోడ్ లను వారికి కేటాయించిన ధాన్యం మిల్లులకు పంపించడం జరిగిందని,ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు వెంటవెంటనే వారి బ్యాంకు ఖాతాల యందు నగదు జమ కావడం తోపాటు బోనస్ కూడా వెంటనే పడడంతో దానితో పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. అందరూ రైతులు కూడా నాణ్యమైన,తూర్పార పట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు



తీసుకురావాలని,17!! తేమశాతం ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకుల కందుకూరి భాగ్యలక్ష్మి ్మ గోపగాని సరిత బాణాల దేవేంద్ర మరి కంటి సునీత బూడిద శైలజ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం వేడుకలు



**జాజిరెడ్డిగూడెం, నవంబర్ 26 (ప్రభాత వార్త)**

రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు నివాళులు అర్పించారు.పూలే-అంబేద్కర్ ఆశ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈదురు వీరపాపయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. రాజ్యాంగ విలువలు, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వాస్తవ్యులు శివశక్తి కళాబృందం సీనియర్ కళాకారులు దారం మల్లేష్ యాదవ్, బింగి వెంకన్న, మిర్యాలగూడ వెంకన్న, యాకయ్య, ప్రభాకర్, నర్సయ్య, వేణు, చిప్పలపల్లి మల్లేష్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు

# వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలు

**సూర్యాపేట టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీరామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీసుబ్రహ్మణ్య స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం మూల విరాట్ కు మహా ద్రవ్యాభిషేకం, సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ, సాయంత్రం సర్వకార దీపాలంకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ మాట్లాడుతూ సుబ్రహ్మణ్య షష్టి రోజున భక్తి శ్రద్ధలతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆరాధిస్తే కోరికలు నెరవేరుతాయని, ఆపదలు తొలగిపోతాయని అన్నారు.స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు అనంతుల గణేష్ రామలింగయ్య, ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల సందీప్, అనంతుల శ్రీనివాస్, సుబ్రహ్మణ్య స్వామి సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**తిరుమలగిరి నవంబర్ 26 ప్రభాతవార్త**



రాఘవపురం సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధరావత్ చిరంజీవి అన్నారు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాఘవాపురం సర్పంచ్ గా నేను పోటీలో ఉన్నాను గ్రామ ప్రజలు నన్ను చేరదీసి గెలిపిస్తే గ్రామపంచాయతీ ని అన్ని విధాలుగా అభివృద్ధితోపాటు మండలంలో ఉత్తములు గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు నేను గతంలో కరోనా సమయంలో ప్రతి పేదవానికి అండగా ఉన్నారని ఏ పదవి లేనప్పుడే అండగా ఉంటే పదవిలో ఉండి మీకు మరింత దగ్గర సేవకుడిగా సేవ చేసి గ్రామాని రుణం తీర్చుకుంటానని ఆయన అన్నారు అందుకే మీరు నాకు అవకాశం కల్పించి అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేసి నన్ను రాఘవపురం సర్పంచ్ గా గెలిపించాలని మరొక్కసారి గ్రామపంచాయతీ ప్రజలను వేడుకుంటున్నాను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు స్థానిక ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ లతో రావలసిన గ్రామపంచాయతీ పండింగ్ తో పాటు వారి వారి కోటాల నుండి నిధులు తీసుకొచ్చి గ్రామపంచాయతీని అభివృద్ధి పదంలో నడిపిస్తానని ఆయన అన్నారు ఆశీర్వదించి గెలిపించగలరని ఆయన కోరారు.

# తిరుమలగిరి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటరెడ్డి

**తిరుమలగిరి నవంబర్ 26 ప్రభాతవార్త**




తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా గుత్త వెంకట్ రెడ్డి మంగళవారం నాడు బాధ్యతలు చేపట్టారు ఈయన నల్గొండ క్రైమ్ బ్రాంచ్ నుండి బదిలీపై తిరుమలగిరి ఎస్సైగా వచ్చాడు గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై వెంకటేశ్వర్లు డిజిపి ఆఫీసుకు పలు అభియోగాలపైన అటాచ్ కావడంతో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు తుంగతుర్తి నియోజకవర్గంలోని అర్వపల్లిలో ఈయన గతంలో పనిచేసిన అనుభవంతో పాటు అనేక పోలీస్ స్టేషన్లో పనిచేసిన మంచి అనుభవం ఉన్న వ్యక్తి ఎస్సై వెంక రెడ్డి ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో మండలంలో ఎలాంటి డ్రగ్ గంజాయి లేని మండలం గా నిర్మూలనకు అందరి సహకారంతో ముందుకెళ్తామన్నారు యువత ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని ఆయన అన్నారు. ఫిర్యాదారులు నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఆయన కోరారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ..

**నూతనకల్.. నవంబర్ 26 ప్రభాతవార్త**



..హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మాలాదరణ స్వాములకు మండల కేంద్రానికి చెందిన కాటేపల్లి దేవకుమార్ మేఘమాల దంపతుల నివాసంలో బుధవారం అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్య,అయ్యప్ప స్వాముల చిత్రపటాలకు పూజలు నిర్వహించారు.అయ్యప్పస్వామి ప్రతిమకు పంచామృతాలతో అభిషేకాలు చేశారు.అయ్యప్ప నామస్మరణతో పూజా ప్రాంగణం మార్మోగింది.గురు స్వాములు బాణాల లింగారెడ్డి,పగిళ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో గురు స్వాములు కళ్లెం శంభా రెడ్డి, నాగం సుధాకర్ రెడ్డి,సుధీర్ రెడ్డి, ముత్యం శ్రీను, ముత్యం ప్రసాద్, జెట్టి పెంటయ్య,బొడ్డుపల్లి అంజయ్య,పిట్టల నరేష్,మహేష్ మద్ది సుధీర్ రెడ్డి తదితర స్వాములు పాల్గొన్నారు.

# విడుదలైన ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్

**డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో ఎన్నికలు**

**అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్**

**పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేస్తున్న ఎన్నికల అధికారులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీలో ఎన్నికల నిర్వహణ నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల అయింది. ఎన్నికల నగారా మోగడంతో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది.డిసెంబర్ 11వ తేదీన తొలి విడత, డిసెంబర్ 14వ తేదీన రెండో విడత,డిసెంబర్ 17వ తేదీన మూడో విడత ఎన్నికలు యాదాద్రి జిల్లాలో నిర్వహించనున్నారు.మొదటి విడత ఎన్నికల నామినేషన్లు నవంబర్ 27వ తేదీ నుంచి,రెండవ విడత నామినేషన్లు నవంబర్ 30వ తేదీ నుంచి,మూడవ విడతకు సంబంధించిన నామినేషన్లు డిసెంబర్ 3వ తేదీ నుండి ప్రారంభమవుతాయి..

**పోలింగ్**

ఉదయం ఏడు గంటల ముందు మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనుంది.పోలింగ్ ముగిసిన వెంటనే అదే రోజు గంట విరామం ఇచ్చి ఓట్ల లెక్కింపు మొదలు.పెడతారు.లెక్కింపు పూర్తైన వెంటనే వివాదాలు ఏమీ లేకపోతే ఫలితాలు కూడా ప్రకటిస్తారు..ఫలితాలకు సంబంధించి ఫిర్యాదులు ఉంటే ఎన్నికల అధికారులకు లిఖిత పూర్వకంగా తెలియచేసే అవకాశం ఉంటుంది.

**తొలి విడతలో..**

.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు మండలంలో 16 గ్రామపంచాయతీల్లో, 140 వార్డుల్లో ,రాజాపేట మండలంలో 23 గ్రామపంచాయతీలో, 206 వార్డు స్థానాలకు ,యాదగిరిగుట్ట మండలంలో 23 గ్రామపంచాయతీల్లో, 198వార్డు స్థానాలకు ,ఆత్మకూరు మండలంలో 23 గ్రామపంచాయతీలకు, 192 వార్డు స్థానాలకు ,బొమ్మల రామారంమండలంలో 35 గ్రామపంచాయతీలకు, 284 వార్డు స్థానాలకు ,తుర్కపల్లి మండలంలో 33 గ్రామపంచాయతీలు, 266 వార్డు స్థానాలకు కలిపి మొత్తం తొలి విడత 153 గ్రామపంచాయతీల్లో, 1286 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

**రెండో విడతలో.**

..యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండో విడత ఐదు మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భువనగిరి మండలంలో 34 గ్రామపంచాయతీలో, 294 వార్డు స్థానాలకు ,బీబీనగర్ మండలంలో 34 గ్రామపంచాయతీలో ,284 వార్డు స్థానాలకు ,పోచంపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీలో, 192 వార్డు స్థానాలకు, వలిగొండ మండలంలో 37 గ్రామపంచాయతీలో ,330 వార్డు స్థానాలకు ,రామన్నపేట మండలంలో 24 గ్రామపంచాయతీలో, 232 వార్డు స్థానాల కలిపి మొత్తం 150 గ్రామపంచాయతీలో, 1332 వార్డు స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి.

**మూడో విడతలో.**

..గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో మూడో విడత ఆరు మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో చౌటుప్పల్ మండలంలో 26 గ్రామ పంచాయతీల్లో, 236 వార్డు స్థానాలకు ,నారాయణపురం మండలంలో 31 గ్రామపంచాయతీలో, 260 వార్డు స్థానాలకు, అడ్డగూడూరు మండలంలో 17 గ్రామ పంచాయతీల్లో, 150 వార్డు స్థానాలకు, మోత్కూరు మండలంలో 10 గ్రామపంచాయతీలో 88 వార్డు స్థానాలకు, గుండాల మండలంలో 20 గ్రామపంచాయతీలో 182 వార్డు స్థానాలకు, మోటకొండూరు మండలంలో 20 గ్రామపంచాయతీలో 170 వార్డు స్థానాలతో కలిపి మొత్తం 124 గ్రామపంచాయతీలో 1086 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

## నామినేషన్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**భువనగిరి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ వేసే అభ్యర్థులు పాటించవలసిన ముఖ్య విషయాలు.1) వయస్సు 21 సంవత్సరాలు పూర్తిచేసుకుని ఉండాలి 2) సంబధిత ఓటరు లిస్టులో ఓటరు గా నమోదై ఉండాలి.3) ఎస్సీ, ఎస్టి, బీసీ లు కుల ధ్రువీకరణ పత్రం జత పరచాలి.4) డిపాజిట్ సొమ్ము చెల్లించాలి5)నేర చరిత్ర,చర, స్థిర ఆస్తులు, విద్యార్హత లతో కూడిన అఫిడవిట్ ఇద్దరు సాక్ష్యులతో సంతకం పెట్టించి ఇవ్వాలి.6) ఎలక్షన్లో ఖర్చు చేసే వివరాలు తెలియపరచాలి.7.ఇంటి పన్ను రశీదు (ప్రస్తుత సంవత్సరం సంబంధించి) ఉండాలి8.బ్యాంక్ అకౌంట్ 9.ఆధార్10.ఓటర్ కార్డుతి పార్ట్ 1 లొ ప్రతిపాదకుని సంతకం తీ) పార్ట్ 2 లో అభ్యర్థి సంతకం ది) పార్ట్ 3 లొ కూడా అభ్యర్థి సంతకం దీ) పార్ట్ 4 లో శివీ సంతకం ని) పార్ట్ 5( తొలగించిన నామినేషన్స్ వివరాలు )లొ శివీ సంతకం ఉండాలి.నీ) పార్ట్ 6 ( రసీదు ) లొ శివీ సంతకం 11) అఫిడవిట్ లో ఇద్దరు సాక్షుల సంతకం,అభ్యర్థి సంతకం ఉండాలి.12) లో అభ్యర్థి సంతకం చేయాలి.

# తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయాలి

**.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**వలిగొండ నవంబర్ 26 ప్రభాతవార్త :**




ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం కుప్పల తేమ శాతాన్ని ప్రతిరోజు చెక్ చేసి తేమ శాతం వచ్చిన వెంటనే దాన్యం కాంటా వెయ్యాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం మండలంలోని మందాపురం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ ఇప్పటివరకు కేంద్రంలో ఎంత ధాన్యం కొనుగోలు చేశారు,కేంద్రంలో ఇంకా ఎంత ధాన్యం ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు అగ్రికల్చర్ అధికారులు వచ్చి గ్రేడ్ చూస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు కొనుగోలు చేసిన వరకు టాబ్ ఎంట్రీ పూర్తి అయిందా అని అడిగి ,టాబ్ ఎంట్రీ పెండింగ్ లో ఉండటానికి వీలు లేదని, ధాన్యం కాంటా వేసి లారీ లోడ్ చేసిన వెంటనే టాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. అనంతరం ప్రొద్దుటూరు పీ.ఏ.సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈరోజు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి కాంట వేసిన ధాన్యాన్ని ఎన్ని లారీలకు లోడ్ చేశారని అడిగి తెలుసుకున్నారు. సరిపడ లారీలు వస్తున్నాయా , లేదా అదనంగా కావాలా అని అడిగి తెలుసుకున్నారు.తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**బీబీనగర్, నవంబర్ 26 ప్రభాతవార్త:**

స్వామియే శరణమయ్యప్ప... హరి హరి వాసనే... శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో మహదేవపురం గ్రామం మార్మోగింది. మండలంలోని మహదేవపురం గ్రామానికి చెందిన దండెం ప్రభాకర్ గురు స్వామి, కుమారుడు దండెం సూర్యచంద్ర కన్నె స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమం ఉదయం గణపతి హోమం తో ప్రారంభమై గ్రామంలో పురవీధుల గుండా కలశ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వారి స్వగృహం లో ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వాంగ సుందరంగా రంగురంగుల పూలతో అలంకరించారు. గురు స్వాములు శంకర్, రాజ మల్లేష్, శ్రీరామ్ లు ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం నెయ్యాభిషేకం నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భజన పాటలతో అక్కడి ప్రాంగణం స్వామి వారి నామస్మరణంతో మారు మ్రోగింది. అయ్యప్ప స్వాముల పేట తుళ్ళి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ గురు స్వాములు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మన్నే బాలరాజు, పంజాల శ్రీకాంత్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నె సంజీవరావు గురుస్వామి రావుల నవీన్ కుమార్, సాయికుమార్, శేఖర్, వెంకటేష్, రవీందర్, వంశీ, వేణుగోపాల్, దుర్గాప్రసాద్, ఈశ్వర్ చందు, శివ, స్వాములు పాల్గొన్నారు.






## అయ్యప్ప ఇరుముడి మహోత్సవం



**మోతె నవంబర్ 26 ప్రభాత వార్త.**

..మండలం లోని సిరికొండ గ్రామంలోని శివాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం బుదవారం ఘనంగా నిర్వహించారు. మోతె కు చెందిన గుండ్లపల్లి నాగేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో 26 మంది అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో ఇరుముడి కట్టుక న్నారు.అనంతరం స్వాములు శబరిమల యాత్రకై బయలుదేరారు.ఈ కార్యక్రమం లో మహేందర్ రెడ్డి గురుస్వామి, ఐలయ్య గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి అండగా పూర్వ విద్యార్థులు



**మోత్కూర్ నవంబర్**

:అకాలంగా మృతి చెందిన చిన్ననాటి మిత్రుడు చింతల సత్యనారాయణ కుటుంబానికి పదో తరగతి 1990 91 బ్యాచ్ తోటి విద్యార్థులు కుటుంబానికి అండగా నిలబడి నగదు 51000 రూపాయలు మరియు 25 కేజీల బియ్యాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ విద్యార్థులు బీస్ భాషా గౌడ్, బద్దం సత్తిరెడ్డి, వేల్పుల కొమ్మిరెల్లి, గడ్డమీద శ్రీను, మొరిగాల రాజయ్య, పోచం రాజు, దోర్నాల మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఖిదీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

**సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి**

**భువనగిరి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త**

:బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బుధవారం యాదాద్రి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి అధ్యక్షతన జిల్లా ముఖ్య నాయకుల సన్నాహాక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈనెల 29న నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సన్నాహక సమావేశంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి,గాదరి కిషోర్,బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్,మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



## ఆధునాతన వైద్య సేవలను అందించాలి

**సూర్యాపేట టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త**

:జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో బుధవారం డాక్టర్ ఎల్.రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ కందిమళ్ల ప్రజ్ఞారెడ్డి ఆధ్వర్యంలో నూతన భవనంలోకి మార్చిప్రజ్ఞ హాస్పటల్ మెటర్నిటీ అండ్ లాప్రోస్కోపిక్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజల కోసం ఆధునాతన సౌకర్యాలతో నూతన భవనంలోకి మార్చిన ప్రజ్ఞ హాస్పిటల్ ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలను అందించి మన్ననలు పొందాలని అన్నారు. అనంతరం డాక్టర్ ఎల్.రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ ప్రజ్ఞారెడ్డి మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు జనరల్, గ్యాస్ట్రో, లాప్రోస్కోపిక్, మెటర్నిటీ, ఫర్టిలిటీ విభాగంలో అధునాతన సౌకర్యాలతో వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ



చైర్మన్ పెద్దిరెడ్డి రాజా,డాక్టర్ రామ్మూర్తి యాదవ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,కందిమళ్ళ శ్రీనివాసరెడ్డి, నాయకులు కుంట్ల ధర్మార్జున్, గుర్రం సత్యనారాయణరెడ్డి, భావ్ సింగ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఘంటా దయాకర్ రెడ్డి, డాక్టర్ పటేల్ నరసింహారెడ్డి,ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మారం లింగారెడ్డి, ప్రకాష్ రెడ్డి, యాదా కిరణ్, హరి,నరేష్, బ్రహ్మానందరెడ్డి, సంతోష్, వనిల్ కుమార్, పచ్చిపాల వెంకన్న, చామకూరి శ్రీనివాస్, కిరణ్, సతీష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

---

## రాజ్యాంగం పౌరులకు వరం

**సూర్యాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త:**

రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవం నవంబర్ 26 పురస్కరించుకొని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం ముందు ఎస్పీ నర్సింహ ఐపీఎస్ సిబ్బందితో కలిసి రాజ్యాంగ పీఠిక ను చదివి రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగం అనేది ఒక వరమని దీనిని మనకు ప్రసాదించడానికి ఎంతో మంది మహానుభావులు కృషి చేశారు అని అన్నారు. ప్రతి ఒక్కరం రాజ్యాంగం కల్పించిన హక్కులను సక్రమంగా సద్వినియోగం చేసుకొని మహానుభావుల కృషికి గొప్పఘనత తేవాలని అన్నారు. ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే అది మనకు రాజ్యాంగం ఇచ్చిన వరమని గుర్తు చేశారు.




కావున పౌరులందరూ రాజ్యాంగానికి చట్టానికి లోబడి నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డీఎస్పీలు రవి, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

---

## జిల్లాలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం.

**సూర్యాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త:**



సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా జిల్లాల్లో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, నియమ నిబంధనల మేరకు సూర్యాపే ట జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని (ఎన్నికల కోడ్) పటిష్టంగా అమలు చేస్తాము. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జిల్లా ప్రజలు, పౌరులు రాజకీయ పార్టీలు అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి గారు అన్నారు శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని కోరారు, అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసు నిఘా ఉంటుంది అని తెలిపారు. మద్యం అమ్మకాలపై నిఘా ఉంచాము రహదారుల వెంట హోటల్స్ డాబాల్లో మద్యం అమ్మవద్దు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగలాగా జరగాలని అందరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుత గా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని అన్నారు. జిల్లాలోకి అక్రమ రవాణా జరగకుండా అక్రమ మద్యం ఇతర వస్తువులు రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. నియమావళి నిభందనలు ప్రకారం ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిఘా పెడుతున్నాం, రౌండ్ ది క్లాక్ పెట్రోలింగ్ కొనసాగుతుంది, ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి డయల్ 100 కు, పోలీస్ కంట్రోల్ రూం 8712686057 , సోషల్ బ్రాంచ్ కంట్రోల్ రూం 8712686026 కు సమాచారం ఇవ్వాలి.

---

## ప్రజల కోసం రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుంది




**సూర్యాపేట టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త:**

ప్రజల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుంది అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రోడ్ల దుస్థితిని నిరసిస్తూ సూర్యాపేట కోర్టు చౌరస్తా నుండి కుడకుడ రోడ్డు వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.రాష్ట్ర వ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారిన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు ప్రజల గురించి పట్టించుకోలేదని తెలిపారు. రెండుసార్లు మంత్రి ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న జగదీశ్వర్ రెడ్డి ఎప్పుడు కూడా రోడ్ల గురించి పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న సూర్యాపేట రోడ్ల పరిస్థితి అద్వానంగా తయారైందని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ప్రజల్ని పట్టించుకునే ప్రభుత్వం రాదు అని కేవలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. నేను పాదయాత్ర చేసుకుంటూ వస్తున్న సందర్భంలో పలు వ్యాపారులు నాకు సంఘీభావం తెలిపారని అన్నారు. ఈ దుమ్ము దూళి వలన శ్వాస కోస వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నారని,అండర్ డ్రైనేజీ పనుల కోసం రోడ్డు మధ్యలో గుంతలు తీసిన కాంట్రాక్టర్లు మట్టి పోయకుండా వదిలి వేయడం వల్ల ప్రజలు అందులో పడి కాళ్లు, చేతులు విరిగి ఇంటికే పరిమితమైన సందర్భాలు ఉన్నాయని ఇకనైనా ప్రభుత్వం రోడ్ల పరిస్థితిని పట్టించుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్ల సమస్యను పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, ఉప్పల మల్లయ్య, బొల్లె సైదులు, ఆవుల అంజయ్య, మధు, పల్స నగేష్, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

---

## దేశానికి అన్నం పెట్టే రైతు ఆకలితో ఉండొద్దనే అన్నపూర్ణ రూ 5 పథకం

**సూర్యాపేట టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త**



:దేశానికి అన్నం పెట్టే రైతన్న ఆకలితో ఉండొద్దని ఉద్దేశంతో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో రైతుల ఆకలి తీర్చేందుకు ఐదు రూపాయల అన్నపూర్ణ భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో రైతుల ఆకలి తీర్చేందుకు ఐదు రూపాయల మధ్యాహ్న భోజన పథకాన్ని మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎండి ఫసియోద్దిన్ తో కలసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్కు అధికంగా ధాన్యం వచ్చినప్పుడు తాము మార్కెట్లో పర్యటించగా రైతులు ఆకలితో ఉన్నట్టు గుర్తించామని వెంటనే తాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విషయాన్ని చెప్పగా హరే రామ హరే కృష్ణ సంస్థతో మాట్లాడి ఈ మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ని 33 ఎకరాల విశాలమైన ప్రాంగణంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏర్పాటు చేయగా నాటి నుంచి రైతులకు విశేషమైన సేవలు అందిస్తుందని అన్నారు. పట్టణానికి దూరంగా మార్కెట్ ఉండడంతో రైతులు ధాన్యం వద్ద నుంచి వెళ్లలేక ఆకలితో ఉంటున్నారని తెలిపారు. వ్యవసాయ మార్కెట్లో ప్రతి సోమవారం నుంచి శనివారం వరకు ఈ మధ్యాహ్నం భోజనం ఐదు రూపాయలకు అందించడం జరుగుతుందన్నారు. నా 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరి సమస్యలు తీర్చానని అది దృష్టిలో ఉంచుకొని రైతులకు తాను న్యాయం చేయగలనని ఉద్దేశంతో మాజీ మంత్రి దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లు తనకు మార్కెట్ చైర్మన్గా అవకాశం కల్పించారని అన్నారు. ఐకెపి సెంటర్లలో పోసిన దాన్యాన్ని సైతం తీసుకువచ్చి సూర్యాపేట మార్కెట్లో రైతులు విక్రయించే పరిస్థితి నెలకొంది అన్నారు. నాడు మంత్రిగా ఉన్న రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్యమంత్రి వైయస్సార్ ను ఒప్పించి శ్రీరామ్ సాగర్ కాల్వలను సూర్యాపేటకు తీసుకువచ్చాడని వాటిల్లో వచ్చిన నీటికి పదేళ్ల టిఆర్ఎస్ నాయకులు పూజలు చేసి తామే తెచ్చామని జబ్బలు చరుచుకుంటున్నారని ఎస్సారెస్పీ జలాలు తెచ్చిన ఘనత దివంగత మాజీ మంత్రి రారెడ్డి దామోదర్ రెడ్డిదే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, మార్కెట్ సహాయ కార్యదర్శి మేకల వెంకట్ రెడ్డి, యూ డి సి ఖాసిం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజాద్ అలీ, ఉప్పల సత్యనారాయణ, మాడుగుల నవీన్, పచ్చిపాల వెంకన్న, కరీం, ముప్పారపు నాగేశ్వర్ రావు, సంధ్య, లింగయ్య, మార్కెట్ అధికారులు, ట్రేడర్స్, కమిషన్ దారులు, హమాలీలు స్వీపర్లు, రైతులు పాల్గొన్నారు.

---

## భారతదేశ మహోన్నత గ్రంథం భారత రాజ్యాంగం


**మిర్యాలగూడ, నవంబర్ 26. ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్య భారతదేశంలో సమానత్వం, స్వేచ్ఛ, లౌకికతత్వం, సామాజిక న్యాయం అనే మూల స్తంభాలతో భిన్నత్వంలో ఏకత్వం ప్రతిబింబించే భారత రాజ్యాంగం దేశ మహోన్నత గ్రంథమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు దైద సత్యం అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక రామచంద్రగూడెంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జంక్షన్ లో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నత గ్రంథం భారత రాజ్యాంగం ఆవిష్కరించుకున్న చారిత్రక దినాన్ని జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. జన మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ మహమ్మద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో అతిపెద్ద గొప్ప రాజ్యాంగం అని అది రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మహనీయుడు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాధికారలక్ష్యమే భారత రాజ్యాంగం అన్నారు. ప్రజాస్వామ్య భారతదేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని పంపిణీ చేసి మిఠాయిలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు తరి ఎల్లయ్య, ఆకారపు రాములు, బి వెంకటయ్య, బీసీ నాయకులు టి.అంజి, మహిళా నాయకురాలు కుమారి, విహెచ్పిఎస్ నాయకులు అహ్మద్ ఖాన్, దైద వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు

---

## అదుపు తప్పి గడ్డి ట్రాక్టర్ బోల్తా

### తృటిలో తప్పిన ప్రమాదం




**హాలియా (తిరుమలగిరి సాగర్) నవంబర్ 26,ప్రభాతవార్త**

: ప్రధాన మండల కేంద్రంలోని ఆల్వాల క్రాస్ నుండి రాజవరం వరకు రోడ్ ఇరుకు గా ఉండటంతో రహదారి పై నిత్యం ఏదో ఒక ప్రమాదాలు సంబవిస్తూనే ఉన్నాయి ప్రభుత్వలు మారిన నూతన మండల కేంద్రానికి ఎలాంటి మార్పులు జరగలేదు అవే పాత ఇరుకు రోడ్లు పెరిగిన వాహనాల రద్ది రోడ్ దిగితే ప్రమాదమే అంతా గుంతల మయం గడిచిన పదేళ్లలో ఎన్నో రోడ్ ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు జరిగాయి సంబంధిత అధికారులు మాత్రం అంటి ముట్టనట్టు గా ఉవాహరిస్తున్నారు అని పలువురు విమర్శిస్తున్నారు బుధవారం మండల ప్రధాన కేంద్రం శ్రీనివాస ఫంక్షన్ వద్ద రోడ్ భారీగా గుంతలు పడి గడ్డి లోడుతో వస్తున్న ఓ రైతు ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్ వెంబడి ఉన్న అవాసం ఉంటున్న ఇంటి పై పడగా ఇంట్లో ఎవరు లేనందున తప్పిన ప్రమాదం ఇక నైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ భారీ గుంతలను పూడ్చి కొంత ప్రమాదలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలి అని స్థానికులు ఆవేదన చేస్తున్నారు

## ఎన్నికల వేళ అర్వపల్లి పంచాయతీ సమస్యలపై ప్రజల ఆశలు-ఆవేదనలు

**జాజిరెడ్డిగూడెం నవంబర్ 27 (ప్రభాత వార్త)**

స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో అర్వపల్లి గ్రామ పంచాయతీ సమస్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల హైవే విస్తరణతో గ్రామ రూపురేఖలు మారినప్పటికీ, రోడ్ల అలైన్మెంట్ మార్చడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల సమయంలో ఇళ్లలోకి వరదనీరు చేరడం, డ్రైనేజీ లైన్లు సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల గ్రామమంతా నీటి నిల్వ సమస్యలు రావటం, వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. గ్రామ జంక్షన్ వద్ద మరుగుదొడ్లు లేకపోవడం, బస్టాండ్ ఏర్పాటు చేయకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్రం అవుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు. స్కూల్ పిల్లలు రోడ్డు పైనే బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోందని అన్నారు. అర్వపల్లిలో ఉన్న ప్రజాదరణ పొందిన యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, ఉమా మహేశ్వర స్వామి ఆలయం, ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గా వద్ద మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. ముఖ్యంగా ఉమా మహేశ్వర దేవాలయానికి సీసీ రోడ్డు నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విభిన్న ప్రాంతాల నుంచి వచ్చి స్థిరపడిన వ్యాపారులకు భద్రత కల్పించడం, పిల్లలు-యువత కోసం క్రీడా మైదానం ఏర్పాటు చేయడం, బతుకమ్మ ట్యాంక్ నిర్మాణం, ముత్యాలమ్మ గుడి విస్తరణ, గుడికి సీసీ రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ



ప్రజలందరికీ ఉచితంగా శుద్ధ నీరు అందేలా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ బలంగా వినిపిస్తోంది. అదేవిధంగా జాజిరెడ్డిగూడెంలో పనిచేస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను అర్వపల్లికి మార్చాలని వృద్ధులు, రైతులు కోరుతున్నారు. రవాణా సౌకర్యాల లేమితో ప్రతిసారీ బ్యాంకు కార్యకలాపాలకు వెళ్లడం చాలా కష్టమవుతోందని వారు తెలిపారు. పేదలకు ఇండ్లు కేటాయించకపోవడం, కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు భూముల లేమి వంటి సమస్యలు కూడా వేలాడుతున్నాయి. ప్రభుత్వం ఆసుపత్రిని 100 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేసి వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని ప్రజలు అభ్యర్థిస్తున్నారు. ఇక పేద ప్రజలకు కల్యాణ మండపం నిర్మించాలని గ్రామస్థుల డిమాండ్ మరింత బలం సంతరించుకుంటోంది. ఎన్నికల నేపథ్యంలో రైతులు, వ్యాపారులు, మహిళలు, యువత తమ సమస్యలను నాయకులకు తెలియజేస్తూ !! ఈసారి గ్రామానికి నిజమైన అభివృద్ధి తెచ్చే, కమిట్‌మెంట్ ఉన్న విద్యావంతుడైన నాయకుడిని ఎన్నుకోవాలన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా వ్యక్తమవుతోంది.

## టోర్నమెంట్ను ప్రారంభించిన ఉత్తమ్




**కోదాడ టౌన్ నవంబర్ 26 ప్రభాత వార్త**

స్థానిక సీసీ రెడ్డి విద్యా నిలయంలో నిర్వహిస్తున్న 19వ పి ఎస్ ఏ టోర్నమెంట్లను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ శాఖమంత్రి ఎన్ ఉత్తమ కుమార్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాల్లో తమ నైపుణ్యతను పెంచుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. సి సి రెడ్డి విద్యా నిలయంతో తనకు అనుబంధం ఉందని పేర్కొన్నారు. ఈనెల 26, 27, 28 తేదీలలో నిర్వహించే ఈ టోర్నమెంట్లో తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర లోని 30 పాఠశాల నుండి 1500 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుపీరియర్ జనరల్ వట్టి జపమాల శౌలమ్మ శౌరలమ్మ జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు డిసిసి డెలిగేజ్ రెడ్డి చింతకుంట్ల లక్ష్మణ్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా నిర్వహించాలి

**సూర్యాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త:**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు .బుధవారం సమీకృత జిల్లాకారాౄలయాల, సముదాయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా మొదటి విడత నామినేషన్లు స్వీకరించనున్న సూర్యాపేట డివిజన్ కు సంబంధించిన ఆర్వోలు, స్టేజ్ వన్ ఏఆర్వోలు, ఎంపీడీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా, హాజరయ్యారు. మొదటి విడతన 8 మండలాలలోని 159 గ్రామపంచాయతీలు, 1442 వార్డులకు 44 నామినేషన్ కేంద్రాల ద్వారా నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులందరూ సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల





కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించాల్సిన అన్ని నియమాలను తూ.చా తప్పకుండా పాటించాలని, సమయపాలన పాటించాలని, నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగినన్ని నామినేషన్ ఫారాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎంపీ డి వో లు ఎన్నికల ప్రవర్తనా నియామావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇట్టి సమావేశమునకు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి విఅప్పారావు, హాజరయ్యారు

## గ్రామపంచాయతీ ఎన్నికల నియమావళి అమలు

**.గురువారం ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాని రద్దు. సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ రద్దు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త ;**



పంచాయతీ ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని, అలాగే ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ ,ఉద్యోగవాణి కూడా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు గమనించి ఎన్నికల నియమావళి పూర్తి అయ్యే వరకు సోమవారం, గురువారం ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రావద్దని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు. పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



: రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడటానికి, పకడ్బందీగా చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు . బుధవారం వి. సి సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి ఏర్పాటుచేయాలనిసూచించారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలుచేయాలన్నారు. అవసరమైన చోట్ల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. డీసీపీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్ ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల, వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను, బ్రింకర్స్, స్పీడ్ లిమిట్ బోర్డ్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏసీపి లక్ష్మీ నారాయణ, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి, జిల్లా రోడ్లు భవనాల అధికారి సరిత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలంతా రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి

**భువనగిరి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త**

:తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వారి ఆదేశాల మేరకు బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో రాజ్యాంగ పీఠిక చదివించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో లిఖిత పూర్వకంగా వ్రాసిన అతి పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అని తెలిపారు. దేశ ప్రజలంతా రాజ్యాంగ బద్దులమై ఉండాలని అన్నారు. ఈ



కార్యక్రమములో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి ముక్తిదా, పోక్సో కోర్టు అదనపు జిల్లా న్యాయమూర్తి మిలింద్ కాంబ్లే, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాంసుందర్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి.వి.గౌడ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364